
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
9 జులై 2017

జనం.. జనం.. ప్రభంజనం



లోపలి పేజీల్లో...

2వ పేజీలో



7వ పేజీలో అపరంజి



10 వ పేజీలో



నీటి ప్రవాహం తక్కువున్నప్పుడు ఏంజెల్ జలపాతం నుంచి దూకే ధారలు నేలను తాకకుండానే ఆవిరైపోతాయి!

Angel Waterfalls

15 వ పేజీలో





చైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు

వజ్రపథ్ యాప్ వల్ల ప్రజలకు ప్రయోజనం ఉంటుందంటారా?

తప్పకుండా. సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైన రీతిలో వాడుకుంటే చాలా ప్రయోజనాలుంటాయి. అందులో సందేహం లేదు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ప్రజల్ని అప్రమత్తం చేసేందుకు ఇస్రో వజ్రపథ్ యాప్‌ను రూపొందించింది. ఈ యాప్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. వజ్రపథ్ యాప్ ద్వారా ప్రజలు తమ నివాస ప్రాంతంలో ఏర్పడే మెరుపులు, పిడుగులకు సంబంధించిన వాస్తవిక సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. ఈ యాప్‌ను ఉపయోగించే వారి మొబైల్‌లో మెరుపులు, పిడుగులకు సం బంధించిన సమాచారం ఎరువు, ఆరెంజ్, పసువు వలయాల ద్వారా తెలుస్తుంది. కాబట్టి ప్రజలు అప్రమత్తం అవుతారు. ప్రమాదాల భారినుంచి తమను తాము రక్షించుకునే ఛాన్స్ ఉంటుంది. మరోవైపు మెరుపులు, పిడుగులు పడే సమా చారంతో పాటు, భూకంపాలు, వరదలు, తుఫానుల సమ యంలో కూడా ప్రజలకు ఎస్ఎంఎస్‌ల రూపంలో సమాచా రం అందించేందుకు బిఎస్ఎన్ఎల్ సంస్థ ముందుకు రావడం ముదావహం.

సార్..సీఎం కేసీఆర్ మోదీ మాయలో పడ్డారని కాంగ్రెస్ నేత సర్వే చేస్తున్న ఆరోపణల్లో నిజమెంత?

ఆరోపణ అని మీరే అన్నారుగా. ఆరోపణ ఎప్పుడు ఆరోపణే. నిజం కాదుగా? చంద్రశేకర్‌రావు తెలివైన రాజకీయ నాయకుడు. ఎవరితో ఎలా మెలగాలో తెలిసిన నాయకుడు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన మోదీతో సఖ్యంగా ఉండడం సరైందే. ఎందుకంటే రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం అవసరం. అది దృష్టిలో పెట్టుకునే ప్రధాని హోదాలో మోదీ నిర్ణయాలను కేసీఆర్ బలపరుస్తున్నారని బావించాలి. అలాగని గుడ్డిగా కూడా సమర్థిచడం లేదనేది ఇక్కడ గమనించాలి. తాము నిలిపిన రాష్ట్రపతి అభ్యర్థి మీరాకుమార్‌కు మద్దుతు ఇవ్వకుండా, ఎన్డీఏ అభ్యర్థి కోవింద్‌కు మద్దతు ప్రకటించడం నచ్చక కాంగ్రెస్ నేత,
కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ ఈ ఆరోపణలు చేయడం గమనార్హం.

నీటిపారుదలలో బిసిలకు భాగస్వామ్యం కల్పించాలని తెలం గాణ బీసీ కమిషన్ ఛైర్మన్ రాములు ఆదేశించారు. అమలు జరుగుతుందంటారా?

బీసీ కమిషన్ ఛైర్మన్‌గా రాములు ఆదేశించారు. అమలు జరగాలని కోరుకుందాం. ఎందుకంటే దాదాపు ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతంలో బీసీలు ఇంకా బీసీలుగానే మిగిలి పోయారన్నది బహిరంగ రహస్యం. ఆదిశలో ఆలోచించారు కాబట్టే ఆయన అలా ఆదేశించారని భావిస్తున్నా. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి కాంట్రాక్టర్లలో బిసిలు ఎంత మంది ఉన్నారో తెలియ చేయాలని ఆయన కోరిన విషయాన్ని మనం గమనించాలి. ఆయన తీరు చూస్తే పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తుంది. ఇలాగైనా బీసీలకు మేలు జరిగితే సంతోషమే కదా!

సార్..మాదక ద్రవ్యాల మత్తులో పాఠశాల విద్యార్థులు జోగడానికి బాధ్యులు ఎవరంటారు?

అందరూ బాధ్యులే! ప్రథమంగా తల్లి దండ్రులను, తర్వాత పాఠశాల టీచర్లను, ఆర్వాత నియంత్రణలో విఫలమైన అధికారులను తప్పుపట్టాలి. పిల్లలకు పాకెట్ మనీ వందలకు వందలు ఇవ్వడం ఏమిటో అర్థంకాదు. మొదట పాకెట్ మీనీతో కొన్న విద్యార్థి, ఆతర్వాత ఇంట్లో మనీ దొంగిలిస్తాడు. తమ పిల్లలు బడికెళ్లి ఇంటికే వస్తున్నారా? . వచ్చిన తర్వాత ఏం చేస్తున్నారు? అని పట్టించుకోలేని తల్లదండ్రులను తప్పుపట్టక తప్పదు. ఇక బడికి వెళ్లిన తర్వాత విద్యార్థి మానసిక స్థితిని బట్టి పాఠాలు చెప్పాల్సిన టీచర్లు, మాదక ద్రవ్యాలు తీసుకున్న స్టూడెంట్స్ ను గుర్తించడం లేదంటే అది వారి విధినిర్వహణ లోపం కాదా? ఇక హైదరాబాద్‌నగరంలో మాదక ద్రవ్యాల విక్రయాలను అరికట్టలేని అధికారులదీ ఇక్కడ తప్పే. అందరు కలిసి భావిబారత పౌరుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇది చాలా దారుణం.

సార్ పరిహారం సొమ్ము కోసం యూపీలో వృద్ధులను పులులకు ఆహారంగావేస్తున్నారంట. కామెంట్ ప్లీజ్!

మంటకలుస్తున్న మానవత్వానికి, మనీ విష వలయంలో చిక్కిన మానవ సంబంధాలకు ఇదో నిదర్శనం. ఉత్తర్‌ప్రదేశ్‌లోని పిలి బిత్ టెగర్ రిజర్వ్‌లో ఈ దారుణం వెలుగు చూసింది. ప్రభు త్వం నుంచి వచ్చే పరిహారం కోసం టెగర్ రిజర్వ్ పరిసర ప్రాం తాల్లోని ప్రజలు వులులకు ఆహారంగా తమ కుటుంబం లోని వృద్ధులను బలిచేస్తున్నారట. రిజర్వ్‌లో చనిపోయిన వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి పరిహారం అందదు. దీంతో పరిహారం కోసం వులులు చంపి, తిని వదిలేసిన వృద్ధుల మృతదేహాలను తమ పొలాల్లోనే పడేసి, అవే దాడి చేసినట్లు చంపినట్లు నమ్మిస్తున్నారట. ఇటీవల ఏడుగురు వృద్ధులు అటవీ ప్రాంతం లో పులుల దాడిలో మరణించడంతో అనుమానం వచ్చి విచారణ చేపడితే, దానివెనుక ఉన్న అమానవీయ కోణం వెలుగుచూసింది. డబ్బు కోసం ఇంటిలోని పెద్దలను బలిచేసే వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉంది.

మెయిల్ అడ్రస్
SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

డ్రగ్సో పాఖ్యానం

సెటైర్

మార్నింగ్ వాక్ వెళ్లి, తిరిగి వచ్చేప్పుడు బడ్డీ కొట్టుదగ్గర టీతాగుతూ నిల్చున్నా. చాయ్ కొట్టు అనేది ప్రస్తుతం ప్రపంచ చర్చావేదికగా మారిపోయింది. అక్కడ పోగైన నలుగురు లోకాభిరామాయణంతో పాటు, గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాజకీయాలపై రసవత్తరంగా చర్చించుకుంటారు. టాటా,బిర్లాలు మొదలు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వరకు వాళ్లకు చర్చనీయాంశాలే. అందుకే నాకు చాయ్ కొట్టంటే మహా మక్కువ. అలాగని మనం చర్చలో పాల్గొనం. కాని వాళ్లు మాట్లాడేది శ్రద్దగా వింటూ లోకజ్ఞానం పెంచుకుంటా. నాకు లోకజ్ఞానం పెంచే గురువు చాయ్ కొట్టన్నమాట. అందుకే ప్రతి రోజు అక్కడకు వెళ్లకుండా ఉండలేను మరి. రోజు లాగే ఈ రోజ అక్కడ టీతాగుతూ ఇద్దరు వ్యక్తుల సంభాషణపై దృష్టి సారించా. మత్తు రాజకీయాల గురించి మాట్లాడుకుంటున్నారు. అంటే రాజకీయాల్లో మత్తు గురించి కాదు. ఏపీలో ఎక్సైజ్ మంత్రి మాట్లాడిన బీరు గురించి, తెలంగాణ రాజధాని భాగ్యనగరిలో మాదక ద్రవ్యాల ప్రకంపనల గురించి మాట్లాడుకుంటున్నారు. బీర్లు అమ్ముకోవడానికి దాన్ని ఎనర్జి డ్రింక్‌గాప్రచారం చేయడం ఏంటని ఒకడు ప్రశ్నిస్తే, అతనేదో నోరు జారారు. దాన్ని రాజకీయం చేసి, లబ్ది పొందాలని ప్రతిపక్షాలు చూడడం తప్పంటాడు ఇంకోడు. మందు తాగి బండి నడిపితే నేరం, మరి మందు అమ్మి ప్రభుత్వాన్ని నడిపితే తప్పుకాదా? అంటాడు ఇంకోడు. ఇంతలో అక్కడికి వచ్చిన మూడో వ్యక్తి చర్చలో తలదూర్చాడు. మనం సక్రమంగా పన్నులు కడితే , ప్రభుత్వం సక్రమంగా నడుస్తది. కట్టక పోతే ఇదిగో ఇలాగే బీరు ఎనర్జీ డ్రింకవుద్ది అంటూ ముక్తాయింపు ఇచ్చాడు. అంటే పాలకులు చేసే తప్పులకు ప్రజలు బాధ్యులా అని మొదటి వాళ్లు ప్రశ్నించారు. అవును పాలకులు అంటే సేవకులు, ప్రభువులు అంటే ప్రజలు.. యధారాజా తధా ప్రజ అన్నాడు మూడో వాడు. అంతటితో ఆగకుండా భాగ్యనగరాన్ని అతలాకుతలం చేస్తున్న డ్రగ్స్ దందాపై మాట్లాడడం సాగించాడు. ఉమ్మడి కుటుంబాలు లేవు. భార్యా భర్తలు ఇద్దరు ఉద్యోగాలు. ఉదయం బడికి వెళ్లి వచ్చిన కొడుకు ఎలా చదువుతున్నాడు? అనే ఆలోచన తల్లిదండ్రులకు రాదు. అడిగినంత పాకెట్ మనీ ఇస్తే తమ బాద్యత తీరిపోయిందని భావిస్తున్నారు, సంపాదన మోజులో పడిన తల్లిదండ్రులు. అంతే కాదు టెన్త్ వచ్చేవరకే స్మార్ట్ ఫోన్ కొనిస్తున్నారు. ఇంట్లో కంప్యూటర్ ఉండనే ఉంటది. పిల్లలు బడికి వెళ్లొచ్చింది మొదలు సెల్ ఫోన్‌లోనో, కంప్యూటర్లోనో తలదూర్చుతున్నారు. అందేదని అడిగే తీరిక ఆఫీస్ నుంచి వచ్చిన తల్లిదండ్రులకు ఉండదు. అయినా వందలు, వేలు పాకెట్ మీ పిల్లాడికి ఎందుకు? వాడి దగ్గర మనీలేక పోతే మత్తు మందులు కొనగలడా? డ్రగ్స్ మాఫియా కార్పోరేట్ పాఠశాలల మీద కన్నేయడానికి కారణం సంపన్నుల పిల్ల వద్ద వందలు, వేలల్లో పాకెట్ మనీ తెచ్చుకుంటారన్నది మాఫియాకు తెలుసిపోయింది కాబట్టి. అదే డ్రగ్స్ మాఫియాకు ప్లస్ పాయింట్. అందుకే స్కూల్స్‌ను కూడా వదలడంలేదు. అదే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఎందుకు డ్రగ్స్ దందా విస్తరించలేదు? అనే ప్రశ్న వేసుకుంటే నిజం తెలుస్తుంది. అంతే కాదు స్మార్ట్ ఫోన్, దానికి ఇంటర్నెట్ సౌకర్యం ఉండేది వారిదగ్గరే. ప్రస్తుతం డ్రగ్స్ దందా అంతా ఆన్ లైన్ లోనే కదా. అందుకే పిల్లలు మత్తుకు బానిసలు కావడానికి కారణం తల్లిదండ్రులే. పిల్లలు చెడిపోవడానికి సమాజం కన్నా తల్లిదండ్రులే ఎక్కవ బాధ్యులు. బడిలో ఎక్కువ టైం ఉంటారనే సాకుచెప్పడం మాని, ముందు తల్లిదండ్రులు తమ లోపాల్ని గుర్చించాలి. అంటూ మూడో వ్యక్తి మాట్లాడుతుంటే మిగతా ఇద్దరు బిత్తరపోయి చూస్తుండి పోయారు. అతని మాటలు విన్న నాలో కూడా ఆలోచనలు కొత్తకోణంలో మొదలయ్యాయి. అతని మాటల్లో నిజం ఉందనిపించింది. అలా ఆలోచిస్తూనే ఇంటికి వచ్చి టీవీ ఆన్ చేశా .... డ్రగ్స్‌పై చర్చ జరుగుతోంది. చర్చలో పాల్గొన్న కవలం పార్టీకి చెందిన ఓ నాయకురాలు మాట్లాడుతూ.. పోలీసులను ప్రభుత్వం బెదిరిస్తోంది. మత్తు మందు విక్రయాలు జరిగిన విద్యాలయాల మద్దుతుగా అంటూ ఆరోపించారు. మరో నాయకుడు ప్రభుత్వం విఫలమైందంటాడు. ఇక అధికారపార్టీకి చెందిన నాయకుడు మాత్రం ఈ దందా చాలా కాలంగా సాగుతోంది. ప్రస్తుతం మాప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. అరెస్టులు చేస్తోంది అంటూ తమ ప్రభుత్వాన్ని సమర్థించుకున్నాడు. చర్చ సాగినంత సేపు అధికార పార్టీని ఇరుకున పెట్టేందుకు చర్చలో పాల్గొన్న ఇద్దరు ప్రతిపక్షనేతలు యత్నిస్తే, తమ తప్పు లేదు, గత ప్రభుత్వాల హయాంలో కూడా భాగ్యనగరిలో మత్తు దందా సాగిందని చెప్పే ప్రయత్నం చేశారు. అసలు విషయానికి వస్తే..

ఇక దేశంలో బెంగుళూరూ, ముంబాయి లాంటి మహా నగరాలతో పాటు మన భాగ్యనగరం కూడా మత్తు దందాకు మంచి ప్లేస్ అన్నది మాఫియా ఆలోచన. అంతేకాదు దేశద్రోహులకు సైతం మద్దతిచ్చే రాజకీయ కల్చర్ ఉంది. ఇది మన దగ్గర మాఫియాకు కలిసొచ్చే ప్రధాన అంశం. లేక పోతే బావిపౌరుల భవిష్యత్తుతో ఆటలాడే దందాపై పార్టీలకు అతీతంగా చర్చించి, సమస్యకు పరిష్కార మార్గార్షలు వెతకాల్సిన అధికార, విపక్షాలు తప్పును ఇతరులపై నెట్టి రాజకీయ కీయ లబ్ది పొందే ప్రయత్నం చేయరు కదా?

ఇక జనం విషయానికి వస్తే ...సమాజం చెడిపోయింది చెడిపోయింది అని అందరం అనే వారమే అందులో మన పాత్ర ఎంతా అని ఆలోచించేంది ఎవరు? బీరు గురించి మాట్లాడినా, డ్రగ్స్ గురించి మాట్లాడినా.. ప్రతోడు అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాల గుంరించి మాట్లాడే వాడే. కాని పిల్లలు చెడిపోవడానికి అసలు మూలాలు మన ఇంట్లోనే ఉన్నాయని ఎందుకు గ్రహించడం లేదు. ఏ టీవీ చర్చ విన్నా, ఏ పత్రికలో చదివినా.. మూలలపై చర్చ జరగడం లేదు. ప్రస్తుతం పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలు కావడానికి బాధ్యులు ఎవరని జుట్టు పీక్కొని, గొంతు చించుకుని చర్చలు సాగించడం కన్నా, సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించాలి. రాజకీయాలు పక్కన పెట్టి, పాలకులకు విపక్షాలు సహకరించాలి. ఆ దిశలో సాగేలా ప్రజలు ప్రభుత్వంపైనా, ప్రతిపక్షాల పైనా ఒత్తిడి పెంచాలి. భావిపౌరులను మత్తు బారి నుంచి రక్షించుకోవాలి. ఇది సమాజం ముందున్న పెద్ద సవాల్..లేదంటే మత్తు రాజకీయాలు, సమస్యను పక్కదారి పట్టిస్తాయి. తస్మాత్ జాగ్రత్త!



శిశువు హాయిగా నిద్రించే ఉయ్యాల, మృతుడు శాశ్వతంగా నిద్రించే సమాధి, ఈ రెంటిపైనా మెరిసే తార మానవుడి ఆశ. -అరవింద యోగి

నవకవిత్వం

ప్రశ్నిస్తున్నా!

మర్మస్థానం కాదది నీ జన్మస్థానం
మానవతకు మోక్షమిచ్చు పుణ్యక్షేత్రం
గొప్పగా చెప్పిన ఓ సినారె గారూ
ఒక్కసారి లోకం పోకడ చూడు.

మర్మాంగాలు అంగడి సరుకయ్యాయి
ఫ్యాషన్ పేరెడ్ లో కనువిందు చేస్తున్నాయి
సోషల్ మీడియాలో లైకుల కొట్టించుకుంటున్నాయి
కామెంట్ల కోసం ఎదురు చూపులు చూస్తున్నాయి
దాపరికం ఏముంది.. అంతా బహిరంగమే అంటున్నాయి.

పాశ్చాత్య సంస్కృతీ వ్యామోహంలో
రంగుల ప్రపంచంపై మోజుతో
భారతీయతను భుగ్గి పాలు చేస్తున్నారు
పూజించాల్సిన అమ్మలను
మార్కెట్‌లో బొమ్మలను చేసి ఆడిస్తున్నారు
నిస్సిగ్గుగా మగువలు కొందరు సహకరిస్తున్నారు
గొప్పలకు పోయి రోడ్డున పడుతున్నారు
విలువల వలువలు ఊడ్చి పారేస్తున్నారు
ఇంకెక్కడుంది మీరు చెప్పిన పవిత్రత
తలుచుకుంటే గుండె కలుక్కమంటుంది.

అందుకే ఓ సినారే గారు..
మీరు చెప్పిన పవిత్రత రావాలని..
నా వేదన కొందరికైనా కనువిప్పు కావాలని...
సమాజం పోకడలు చూసి స్పందిస్తున్నా!
మహిళలపై గౌరవంతోనే ప్రశ్నిస్తున్నా!

.....చారుశ్రీ, 7337088972

రన్నింగ్ వాయిస్



కవర్ స్టోరీ బాగుంది.
సండే స్పెషల్ కవర్ స్టోరీ బాగుంది. బోనాలు పండుగ గురించి మంచి సమాచారం అందించారు. తెలంగాణ జాతరకు మంచి కవరేజ్ ఇచ్చినందుకు దన్యవాదాలు.

..రాజు, హైదరాబాద్

చక్రపాణి విజయగాథలు..
తెరవెనుక తారలు శీర్షికలో ఇచ్చిన చక్రపాణి విజయగాథలు కథనం చాలా బాగుంది. అదే విధంగా చార్లి చాప్లిన్ చెరగని ముద్రలు అంటూ ఇచ్చిన కథనం ఆకట్టుకుంది.

...శ్రీరామ చారి, కర్నూలు

తెలుకుంటున్నాం..
తెలుసుకోండిలా పేరుతో అందిస్తున్న లా సమాచారం వ్యాల్యూబుల్ గా ఉంటుంది. గృహింస చట్టం పరిధులు చక్కగా వివరించారు. థ్యాంక్స్.

..విమల, సైదాబాద్, హైదరాబాద్..

అలుపెరుగుని రక్తదాత..
అలుపెరుగని రక్తదాత కథనం బాగుంది. అజయ్ బాబు గారి రక్తదానం సమాజానికి స్ఫూర్తి దాయకం. ఇలాంటి వారిని ఎంకరేజ్ చేస్తున్న సూర్యకు దన్యవాదాలు.

...రామకృష్ణ, పటాన్‌చెర్వు, హైదరాబాద్

బుడతడు బాగున్నాడు..
ఈవారం బుడతడు బాగున్నాడు. కోకాకోలా కథ కమామీషు, పేరు తెచ్చిన తంటా బాగున్నాయి. శతక పద్యాలు ఇవ్వండి ప్లీజ్

..సంతోష్ కుమార్, మలక్‌పేట, హైదరాబాద్..

ఆలయం ఆకట్టుకుంది..
అంతర్వేది గురించి చక్కగా వివరించారు. ఆలయం శీర్షికన మీరు అందిస్తున్న పుణ్యక్షేత్రాల కథలు బాగుంటున్నాయి. దన్యవాదాలు.

..దామోదర్, కర్నూలు..

పజిల్స్ పెంచాలి
ఈ వారం వింతలు విశేషాలు ఎంతగానో బాగున్నాయి. వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–హేమంత్, మౌలాలి

'కూని'రాగాలు

ఆదమరిస్తే అవకాశం చేజారవచ్చు...!
అనుసరిస్తే సొంతతనం కోల్పోవచ్చు..!!

మంచితనం మరణాన్ని జయిస్తుంది..!
మరుపుతనం జీవించడం నేర్పుతుంది..!!


పరనింద వ్యక్తిత్వాన్ని దిగజార్చుతుంది..!
అభినందన ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తుంది..!!

స్థిరత్వం కోల్పోతే అజమాయిషీ లోపం..!
స్పందించడం ఆగిపోతే జీవించడం కష్టం..!!


లక్ష్యంలేని గమ్యం నిరాశాజనకం..!
రాజీలేని ప్రయాణం చైతన్యవంతం..!!

- కూనిరెడ్డి శ్రీనివాస్


ఫన్ చ్ నారు







జ్ఞానం, విజ్ఞానం సంపాదించుకోవాలని అందూ అభిలషించేవారే. అయితే వాటికి మూల్యం చెల్లించడానికి ఇష్టపడేవారెవ్వరూ లేరు. -జువెనల్





1980లో విడుదలైన ఈ సినిమాకి కథా రచన, దర్శకత్వం జెమియూస్. ఈ పేరుతో వచ్చిన చిత్రాల సీరీస్‌లో ఇది మొదటిది. ఈశాన్య నమీబియాకి చెందిన థ అనే పిగ్మీ ఈ సినిమాలో ముఖ్య పాత్ర పోషించాడు. ఈ చిత్రానికి నాలుగు సీక్వెల్స్ కూడా నిర్మిత మయ్యాయి. మొదటి రెండూ సౌత్ ఆఫ్రికాలో తీయబడితే చివరి మూడూ మాత్రం హాంకాంగ్ లో నిర్మించబడ్డాయి. విశేషమేమిటంటే ఇందులో మూడు కథలు సమాంతరంగా నడుస్తూ వుంటాయి. సినిమా క్లైమాక్స్‌కి చేరుకున్నప్పుడు మూడింటినీ సమన్వయం చేస్తాడు దర్శకుడు.

గాడ్స్ మస్ట్ బీ క్రేజీ

మొదటి కథ: నాగరిక జీవితం గురించి అస్సలు పరిచయం లేని పిగ్మీలనబడే ఒక తెగకు చెందిన అనే వ్యక్తికి నాగరికుల వల్ల కలిగే చిత్రమైన అనుభవాలను ఈ సినిమాలో తెరకెక్కించారు. తన తండాతో కలసి 'కలహారి ఎడారి'లో నాగరికులకి దుర్భరమనిపించే పరిస్థితులలో ఎంతో సంతృప్తికరంగా ఆనందంగా జీవిస్తుంటాడు. ఒకరోజు విమానంలో వెళుతున్న ఒక నాగరికుడు తాగి క్రింద పారేసిన కోకాకోల సీసా దొరకడంతో అది వీరి జీవితాలలోకి ఎలాంటి తంటాలు తెచ్చిందో, దాన్ని వదిలించుకోవడానికి ఎలాంటి తిప్పలు పడ్డాడో చూస్తాం. దాంతో – ఇది ఎవరి జీవితంలోకి వచ్చినా ఇలాగే సతమతమౌతారని నమ్మిన వ్యక్తి ఆ దయ్యపు వస్తువుని (కోకాకోల సీసాకి అతను పెట్టిన పేరు) వదిలించుకోవడానికి భూమి అంచుదాకా వెళ్లి అంతులేని అగాధంలోకి విసిరెయ్యాలని నిర్ణయించుకుంటాడు.(తండాలో అందరి అబ్బురపాటుకీ కారణమై తర్వాత లేనిపోని కొట్లాటలకు కారణమైన దయ్యపు వస్తువు)

రెండవ కథ: అమ్మాయిలతో ఎలా నడచుకోవాలో తెలియని ఒక ఆంత్రపాలజి డాక్టరు ఆ అడవికి వచ్చిన స్కూల్ టీచర్ మీద మనసు పారేసుకొని చెప్పలేక మానలేక సతమత మవుతుంటే మధ్యలో ఇంకొక తెలివైన టూరిస్టు గైడు పానకంలో పుడకలాగా మారుతుంటాడు. మన వాడికి వచ్చిన అవకాశాలను వాడు తన్నుకు పోతుంటాడు.

మూడో కథ: ఆ దేశపు మంత్రి మండలి మీద దాడి చేసి వారిని చంపడానికి విఫలయత్నం చేసిన మిలిటెంట్ బృఎందం, వారిని తరుముతున్న పోలీసుల నుంచి పారిపోతూ వుంటుంది. వారికి రక్షణ కవచంగా మన హీరోయిన్‌తో పాటూ ఆవిడ పనిచేస్తున్న స్కూల్ లో పిల్లల్ని కూడా బందీలుగా పట్టుకుని తీసుకుపోతారు.

డాక్టర్ గారూ.. అతని స్నేహితుడూ..స్కూల్ టీచర్

Directed by	Jamie Uys
Produced by	Jamie Uys
Written by	Jamie Uys
Narrated by	Paddy O'Byrne
Music by	John Boshoff
Cinematography	Buster Reynolds Robert Lewis
Edited by	Stanford C. Allen Jamie Uys
Distributed by Ster Kinekor (SA):77	20th Century Fox (US)
Release dates	10 September 1980
(South	Africa)
	9 July 1984 (US: Limited) 13 July 1984
Running time	109 minutes
Country	South Africa
Botswana	
Language	English
Budget $5 million	
Box office	over $60,000,000 (US)

అలా బయల్దేరిన తన ప్రయాణంలో మన అమాయకపు డాక్టర్ నీ, ఆ స్కూల్ టీచర్ నీ కలుస్తాడు. వాళ్ళ లాంటి మనుషులని (నాగరికులని) అతను ఇదివరకు చూడక పోవడంతో వీళ్ళే దేవతలనుకొని ఆ సీసాని వెనక్కి తీసుకోమంటాడు. వారు నిరాకరించడంతో నిరాశ చెందుతాడు. (అతని దృష్టిలో దేవుడిచ్చిన– నీరు, చెట్లూ, కందమూలాలూ – అన్నీ మంచి వస్తువులే..! అతని దైనందిన జీవితంలో బతకడానికి పనికి వచ్చేవే..!! అన్నీ తండాలో అందరికీ చెందుతాయి. ఎవ్వరికీ ఏ ఒక్కటీ సొంతం కాదు. కానీ ఈ క్రొత్త వస్తువు అతనికి లేనిపోని తలనొప్పులు

తెస్తుంది. దేవుడిచ్చాడని భావిస్తున్న ఈ సీసా వల్ల బోలెడు ఉపయోగాలు కనిపిస్తాయి.కానీ వస్తువు ఒక్కటే వుండడం

వెంకటేష్ హీరోగా వచ్చిన బొబ్బిలి రాజా సినిమాలో చాలాచోట్ల ఈ సినిమాలోని సన్నివేశాలు యధాతథంగా వాడుకున్నారు. హీరో వెంకటేష్ చేత అయ్యో..అయ్యో అయ్యయ్యో..! అనిపించడం, జీపు డౌన్‌లోకి జారిపోవడం, దివ్యభారతి చెట్టు మీదనుంచీ దిగడం, నీళ్ళు పట్టడా నికి విండ్ మిల్ దగ్గర ప్రయత్నిస్తూ ఉండగా.. కోతి వచ్చి ఆ నీళ్ళు తాగెయ్యడం.. ఇలా చాలాఉన్నాయి.

తో వారి తండాలో ఎవరికీ ఇదివరకూ అనుభవం లోకి రాని ఈర్ష్య, అసూయ, కోపం, ద్వేషం, స్వార్థ చింతన, స్వలాభాపేక్ష , హింస లాంటివి ఆ తండాలోకనిపిస్తాయి. అది ఎంతదూరం వెళ్తుందంటే దాన్ని వదిలించుకోవాలని అందరూ ఏకగ్రీవంగా తీర్మానించుకుంటారు. ఇప్పుడు ఆ దేవుళ్ళే కనిపించినవుడు ఆ దయ్యపు వస్తువుని వెనక్కియ్యబోతే తీసుకోకపోవడం థ కి బాధ కలిగిస్తుంది.)

ఈ నిస్పృహలో వుండగా, ఆకలేసి ఒక గొర్రెల మందలో ఒక గొర్రెని మత్తు కలిగించే బాణంతో కొడతాడు. వేటాడి నదాన్ని కలసే తిందామని ఆహ్వానించినా అంగీకరించని 'నాగరికుడైన' మంద యజమాని పోలీసులకు చెప్పి థని అరెస్టు చేయిస్తాడు. థకి తన తప్పేంటో అర్థం కాదు. వేటాడి తినడం అతని ప్రకృతి. అందరితో కలసి పంచు కొని తినడం అతని నైజం. పైగా భాష కూడా ప్రతిబంధ కంగా మారడం తో అతని గోడు వినే వారు లేక శిక్ష తప్పని పరిస్థితి వస్తుంది.

ఇలాంటి పరిస్థితిలో మన ఆంత్రపాలజి డాక్టరు గారూ, అతని స్నేహితుడూ (ఇతనికి పిగ్మీల భాష కూడా వచ్చు) కలసి ఇతన్ని చేరదీస్తారు. తమ దగ్గర అతని శిక్షా కాలం మూడు నెలలూ వూచీ పడి పనిలో పెట్టుకొంటారు. ఈ కాలంలో 'నాగరికుల' అలవాట్లూ ఆచార వ్యవహారాలూ కొద్ది కొద్దిగా తెలుసుకుం టాడు.


ఇంతలో ఆ టెర్రరిస్టులు స్కూల్ పిల్లల్నీ, టీచర్నీ కిడ్నాప్ చెయ్యడంతో వాళ్ళని రక్షించడానికి తన ఇద్దరు సహచరులతో పాటూ బయల్దేరతాడు. ఆ ప్రయత్నం లో సఫలమౌతాడా..,? ఆ సీసాని ఏం చేసాడు..??, డాక్టరు గారి ప్రేమకథ సంగ తేంటి..?? అన్నది మిగతా కథ.

దర్శకుడు ఈ సినిమాని ఒక డాక్యుమెంటరీ లాగా మొదలెట్టి, పిగ్మీల జీవన విధానం, వారి అలవాట్లు, వారి వేటాడే పద్ధతి, మొదలైనవన్నీ చూపిస్తూ దానికి కాంట్రాస్టింగ్‌గా నాగరిక సమాజం తీరు తెన్నులను చూపించే తీరు మన నాగరికులందరినీ అంతశ్శోధనలో పడేస్తుంది. మన పద్ధతులూ, మన టైం టేబుల్ మొదలైనవి ప్రకృతి సిద్ధమైన సహజ సూత్రాలకి ఎంతో దూరమన్న సంగతిని ఎత్తి చూపుతుంది. పిగ్మీల జీవన విధానాన్ని పరిచయం చేసేటప్పుడు చూపిన ప్రతీ అంశాన్నీ కథలో సమర్థవంతంగా వినియోగించుకుంటాడు. ఏ టైం టేబుల్, ఏ అసహజ మైన నియమాలూ లేని ప్రాకృతిక జీవనంలో వారెంత ఆనందంగా జీవిస్తుంటారో కళ్ళకు కట్టిస్తాడు. అలాగే నియమ బద్ధమైన మన నాగరిక సమాజంలో మనం ఏర్పర చుకొన్న నియమాలనే మనం ఎలా తుంగలోకి తొక్కు తామో చూపుతాడు.

ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 1980 మొదట్లో రిలీజ్ అయినా అమెరికాలో విడుదల కాలేదు. దానికి కలిగిన మంచి పాజిటివ్ రెస్పాన్సు, వర్డ్ ఆఫ్ మౌత్ పబ్లిసిటీ తో రెండేళ్ళు ఆలస్యంగా 1982 లో విడుదలయ్యింది. దాని తరువాత 1989 లో రెండవ భాగం విడుదలయ్యింది. ఆతరువాత వచ్చిన మూడు సీక్వెల్స్ లోనూ (అది కూడా మూడేళ్ళలోనే)కూడా ప్రధాన పాత్ర పోషించింది..థయే..!!


అయితే ఈ సినిమా పుణ్యమా అని థ కి ప్రపంచ వ్యాప్తంగా పర్యటించే అవకాశం కలిగింది. చివరకు మళ్ళీ సరిగ్గా పదేళ్ళ తరువాత 1990లో తన స్వగ్రామానికి వెనక్కి వచ్చిన థ , దురదృష్టవశాత్తూ క్షయవ్యాధి మరణించాడు. 1984లో రెండవసారి విడుదలై 30 బిలియన్ డాలర్లు ఆర్జించిన ఈ సినిమాలో పాత్రలో నటనకు గానూ థ కి 300 మాత్రమే ఇచ్చారట. అయితే ఆయన మరణానికి ముందు మాత్రం 20,000/- ధనసహాయం, అలాగే నెలవారీ భత్యం కూడా ఏర్పాటు చేసారుట.

వెంకటేష్ హీరోగా వచ్చిన బొబ్బిలి రాజా సినిమాలో చాలా చోట్ల ఈ సినిమాలోని సన్నివేశాలు యధాతథంగా వాడుకున్నారు. హీరో వెంకటేష్ చేత అయ్యో..అయ్యో అయ్యయ్యో..! అనిపించడం, జీపు డౌన్‌లోకి జారిపోవ డం, దివ్యభారతి చెట్టు మీదనుంచీ దిగడం, నీళ్ళు పట్టడా నికి విండ్ మిల్ దగ్గర ప్రయత్నిస్తూ ఉండగా.. కోతి వచ్చి ఆ నీళ్ళు తాగెయ్యడం.. ఇలా చాలాఉన్నాయి.ఏదైనా గానీ పిల్లలూ పెద్దలూ బాగా ఎంజాయ్ చేసిన చిత్రం ది గాడ్స్ మస్ట్ బి క్రేజీ.



అలవాటు అనేదాన్ని అరికట్టకపోతే, అది త్వరలోనే ఒక అవసరంగా మారిపోతుంది.-సెయింట్ ఆగస్టన్





ఎస్.పి.కోదండపాణి (1932 – 1974) సుప్రసిద్ధ తెలుగు సినిమా సంగీత దర్శకులు. వీరి పూర్తిపేరు శ్రీపతి పండితారాధ్యుల కోదండపాణి. అద్దేపల్లి రామారావు గారి... నా ఇల్లు చిత్రంలో బృందగానంలో మొదటిసారిగా 1953లో సినిమాలలో పాడే అవకాశం కలిగింది. సుసర్ల దక్షిణాముర్తి గారి వద్ద హార్మోనిస్టుగాను, సహాయకులుగా పనిచేశారు. 1955లో సంతానం చిత్రం ద్వారా స్వతంత్రంగా పాటపాడే అవకాశం లభించింది.

సుస్వరాల బాణి కోదండపాణి

ఎస్. పి. కోదండపాణి పరిచయం చేసిన బాలసుబ్రహ్మణ్యం ఇంతింతై వటుడింతై బాలుగా తెలుగువారందరికీ సంగీతాత్మీయుడై తెలుగు చరిత్రలో తనకొక సుస్థిర స్థానాన్ని సంపాదించారు. బాలు స్థానం పటిష్టం కావడానికి ఆయన అవిరళ కృషితో బాటు ఎస్. పి. కోదండపాణిగారి కృషి కూడా చాలా ఎక్కువగా పనిచేసింది. ఆయన బాలు స్వరాన్ని తన



సంగీతంలో పరిచయం చేయడంతో బాటు చిత్ర రంగానికి పరిచయం చేయడానికి ఎంత శ్రద్ధ తీసుకున్నారో ఆ గళంలో పాట నిలబడడానికి అంతే శ్రద్ధ తీసుకున్నారు. ఆయన తొలి పాటను సంగీత దర్శకులందరికీ వినిపించి, అతనికి అవకాశాలిమ్మని కోదండపాణి గారే అడిగేవారట. బాలు గారికి ఆర్థికంగా సహాయపడడానికి తన దగ్గర సహాయకుడిగా పనిచేయించుకునేవారట. ఇతర సంగీత దర్శకుల దగ్గర బాలుగారు పాడిన పాటల్ని ప్రత్యేకంగా వెళ్ళి వినేవారట. పాటలో పొరబాట్లను క్షమించేవారు కాదట. చిన్న తప్పు చేసినా ఎత్తి చూపేవారట.

ఇదిగో దేవుడు చేసిన బొమ్మ:

ఎస్.పి.కోదండపాణి (1932 – 1974) సుప్రసిద్ధ తెలుగు సినిమా సంగీత దర్శకుడు. వీరి పూర్తిపేరు శ్రీపతి పండితారాధ్యుల కోదండపాణి. వీరు ఇదిగో దేవుడు చేసిన బొమ్మ వంటి కొన్ని పాటలు పాడారు కూడా. కోదండపాణి 1932వ సంవత్సరంలో గుంటూరులో జన్మించారు. ఆయన బాల్యం అంతా గుంటూరులోనే గడిచింది. 9వ తరగతి వరకు ఆ ఊరులోనే చదువుకున్నాడు. చిన్నప్పుడు పద్యాలు, పాటలు పాడటం, సంగీతం, హార్మోనియం నేర్చుకున్నాడు. అద్దేపల్లి రామారావు చిత్రం నా ఇల్లులో బృందగానంలో మొదటి సారిగా 1953లో సినిమాలలో పాడే అవకాశం కలిగింది. సుసర్ల దక్షిణామూర్తి వద్ద హార్మోనిస్టుగాను, సహాయకుడిగాను పనిచేశాడు. 1955లో సంతానం చిత్రం ద్వారా స్వతంత్రంగా పాటపాడే అవకాశం లభించింది. ఆ తరువాత కె.వి. మహదేవన్ వద్ద ఐదేళ్ళు బాధ్యతలు నిర్వహించి ఎన్నో మెళకువలు తెలుసుకోగలిగాడు.

హాస్యనటుడు పద్మనాభం రేఖా అండ్ మురళీ ఆర్ట్స్ సంస్థ పేరుతో నాటకాలు ప్రదర్శించేవాడు. ఆయనకు సంగీత దర్శకుడిగా సేవలందించాడు. అక్కడ సంపాదించిన కీర్తి ప్రతిష్ఠల వల్ల 1961లో కన్నకొడుకు చిత్రానికి సంగీత దర్శకుడయ్యాడు. తరువాత పదండి ముందుకు (1962), మంచి రోజులొచ్చాయి, బంగారు తిమ్మరాజు, తోటలో పిల్ల కోటలో రాణి, లోగుట్టు పెరుమాళ్ళకెరుక మొదలైన చిత్రాలకు పనిచేశాడు. తాను సంగీతం చేకూర్చే ప్రతి పాట శ్రావ్యంగా ఉండాలని, సాహిత్య విలువ దెబ్బతినకూడదని భావించేవాడు. ఈయన మొత్తం 101 చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించాడు. కోదండపాణి చిన్న వయసులోనే 42 సంవత్సరాలకే (5 ఏప్రిల్, 1974) న చనిపోయాడు.





పద్మనాభం చిత్రం శ్రీ శ్రీ శ్రీ మర్యాద రామన్న ద్వారా ఇతను 1967లో ఈనాటి ఉత్తమ గాయకుడు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం ను తెలుగు తెరకు పరిచయం చేశాడు.

చిరకాలం గుర్తుండే పాటలు: బొమ్మను చేసి ప్రాణం పోసి – దేవత

ఇది మల్లెల వేళయనీ – సుఖదుఃఖాలు

జగమే రామమయం – శ్రీరామకథ

చుక్కలన్ని చూస్తున్నాయీ – జ్వాలాద్వీప రహస్యం

బాలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ: బాలు గారి భవిష్యత్తుకు ఎంత ఆరాట పడ్డారో ఆయన ఆరోగ్యం కోసం కూడా అంతే ఆరాటపడ్డారు కోదండపాణిగారు. ఒకసారి బాలుగారు కష్టబడి సైకిల్ తొక్కుకుంటూ కోడంబాక్కం వంతెన మీద వెడుతుంటే అప్పుడే కారు మీద వెడుతున్న కోదండపాణిగారు చూసారు. బాలు గారిని ఆపి ఏమిటయ్యా పంతులూ ! ఈ ఎండలో సైకిల్ మీద విహారం ఏమిటీ ? బుద్ధి లేదూ ? ఆరోగ్యం బాగుంటేనే పాట బాగుంటుంది. బస్సులో వెళ్ళు. ఇకెప్పుడైనా సైకిల్ మీద కనిపించావో ఊరుకోను అని మందలించారట. ఆయన శ్రద్ధ, కోరిక ఫలించి తెలుగు వారికి మరో అద్భుతమైన గాయకుడు లభించాడు.

కోదండపాణిగారి గురించి బాలసుబ్రహ్మణ్యం ఓ సందర్భంలో మాట్లాడుతూ...కోదండపాణితో తన తొలి అనుభవాలను సవిరంగా తెలియజేశారు.. ఆయన సంగీత దర్శకత్వంలో పాడటం అంటే నాకు ఎంతో ఇష్టం. నేను చక్కగా పాడాలన్న కోరిక..ఆయనకు చాలా ఎక్కువ. ఎప్పుడైనా నేను పాడే పద్ధతి నచ్చకపోతే మెత్తగా గట్టిగా చీవాట్లు పెడతారు ఆయన. నేను ఎప్పుడైనా కారులో వేగంగా వెళ్లడం చూసారంటే ఏమిటా జోరు నిదానంగా పోరాదా అని ప్రశ్నించి మందలిస్తూంటారు. చాలా మంది నేనూ ఆయనా బంధు వులు(నేను ఎస్.పి.బాలసుబ్రమణ్యం–ఆయన ఎస్.పి.కోదండపాణి కనుక) అనుకుంటారు. మా ఇనిషియల్స్ చూసి నాకు ఆయన బంధువులు కారు. .అంతకన్నా అధికులు.. దైవ సమానులు. ఆయన సంగీత దర్శక త్వంలో నేను పాడిన ఎన్నో పాటలలో నాకు నచ్చిన పాట ఆస్తులు–అంతస్తులు చిత్రంలో సుశీలతో నేను పాడిన ఒకటైపోదామా అన్న పాట. మానసికంగా ఒకటై పోయిన కోదండ పాణిగారు నాకు సంగీతపరంగా మానసికంగా గురువు...అని అంటారు.

చిరకాలం గుర్తుండే పాటలు:


★ బొమ్మను చేసి ప్రాణం పోసి – దేవత
★ ఇది మల్లెల వేళయనీ – సుఖదుఃఖాలు
★ జగమే రామమయం – శ్రీరామకథ
★ చుక్కలన్ని చూస్తున్నాయీ – జ్వాలాద్వీప రహస్యం


నా తొలి పాట రికార్డింగ్ జరిగిన రోజు దాదాపు నా సంగీత(చిత్ర)జీవితానికే తొలి నాడు. ఆ నాటి ముచ్చట్లు ఏ నాటికీ నేను మరచిపోలేని పన్నీటి జల్లులు,ఆనాడు నేను పాడేందుకు అవకాశం కలిగించినవి..ఆ నాటికి ముందు జరిగిన ఎన్నో విశేషాలు

బాలు ఎంపిక జరిగిందలా:

1964 జూన్ లో మద్రాసు సోషల్ అండ్ కల్చరర్ క్లబ్ వారు నిర్వహించిన లలిత సంగీత పోటీలో నేను పాల్గొన్నాను. నాటి ఆ పోటీకి మేటి సంగీతజ్ఞులు,సంగీత దర్శకులు అయిన ఘంటసాల, పెండ్యాల, సుసర్ల దక్షిణామూర్తి న్యాయ నిర్ణేతలు. అదృష్టవశాత్తు నాకు మొదటి బహుమతి లభించింది. నాడు నా పాట విన్న కోదండపాణికి నా గాత్రం,నేను పాడే పద్ధతి నచ్చింది. అవకాశం వస్తే,అప్పటికి ఒకింత లేతగా ఉన్న నా గాత్రం కాస్త ముదిరితే..నా చేత చిత్రాల్లో పాడిస్తానన్నారు. నేను సంగీత సాధన చేస్తూ, అడపాదడపా ఆయన్ను కలుసుకుంటూండే వాడ్ని. కోదండపాణి నా కోసం వివిధ సంస్థలలో అవకాశం కోసం ప్రయత్నించారు. దాదాపు రెండేళ్ళు నిరీక్షణలో గడిచిపోయాయి. 1966 డిసెంబర్‌లో ఆయన నాకు కబురు పంపారు. వెంటనే కలుసుకోమని. అది రేఖా అండ్ మురళీ వారి తరుపున. అక్కడికి వెళ్ళాను. ఏదైనా పాట పాడమన్నారు. నేనే వ్రాసి, సంగీతం సమకూర్చుకొనిన రాగమూ–అనురాగమూ అన్న పాట పాడాను. విని, మరొకటి పాడమన్నారు. దోస్తీ లోని రఫీ పాడిన జానే వాలో జరా పాడాను. నాకు మొదటి నుంచీ ఒక బలహీనత ఉన్నది. ఏ పాట విన్నా, విన్నది విన్నట్టు పాడక కొద్దిగా మార్చి స్వంత సంగతులు,గమకాలు వేసి నా పద్ధతిలో పాడుకునే అలవాటే ఆ బలహీనత. ఆ బలహీనత ఈ పాట(దోస్తీది)లో కనపడింది. అది కోదండపాణికి నచ్చింది. మరొక సారి పాట పాడించుకొని విన్నారు.

ఈ లోగా పద్మనాభం అక్కడికి వచ్చారు. తిరిగి జానే వాలో జరా పాడమన్నారు. పాడాను. ఆ పాట అక్కడ ఉన్న వాళ్ళందరికీ నచ్చడంతో శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న కథ చిత్రంలోని వీటూరి వ్రాసిన ఏమి ఈ వింత మోహం అన్న పాట పాడే అవకాశం వచ్చింది. మరుసటి దినం నుంచి రిహార్సల్స్. వారం రోజుల పాటు ప్రతీ రోజూ రేఖా అండ్ మురళీ వారి కార్యాలయానికి వెళ్ళడం. ఆ పాటను మొదటి నుంచి చివరి దాకా పాడటం నా కర్తవ్యం అయిపోయింది. చివరికి ఆ పాట నలుగురు పాడేదని తెలిసింది. నాతో బాటు ఎవరు పాడుతారో ఏమో నని భయం కలిగింది. ఆ పాటను మాల్కోస్,యమన్ కళ్యాణి,భాగేశ్వరి మొదలైన రాగాల మాలికగా రూపొందిచారు శ్రీ కోదండపాణి. ఆయన తత్వానికి నేనింకా కొత్త వాడ్ని. పొగిడినప్పుడు మొహం మీద ఎలా పొగిడేస్తారో,తెగడవలసి వచ్చినప్పుడు అంతే నిర్మహమాటంతో తెగుడుతారు ఆయన. అటువంటి ఆయన నేను తప్పుగా పాడితో ఏమంటారో నన్న భావం కలిగింది.





తెలుసుకోండి'లా'

కులాంతర వివాహం - సంతానం



నేను 1982లో ఒక దళిత మహిళను రిజస్టర్డ్ వివాహం చేసుకున్నాను. నాకు ఇంటర్ చదువుతున్న 17 ఏళ్ళ కూతురున్నది. నా భార్య ఆమె కులం సర్టిఫికేటు తీసుకుంటే ఉద్యోగం దొరుకుతుంది. మాల కులం అని రాయిద్దామంటోంది. నేను ముందు జాగ్రత్తగా అమ్మాయి మా రెడ్డి కులంలో పెండ్లి సంబంధం కోసం రాయిద్దామంటున్నాను. చట్టం ప్రకారం నా కూతురు ఏ కులాని చెందినది?

– దయాకర్ రెడ్డి, కడప

మీది ప్రేమ వివాహం కనుక పిల్లకు తండ్రి కులం సంక్రమిస్తుంది. మీరు ఉద్యోగం గురించి తల్లి కులం సర్టిఫికేటు తీసుకుంటే అది నేరమవుతుంది. కనుక అలాంటి పనికి పాల్పడవద్దు. చట్టపరంగా మీ కూతురుకు మీ కులమే వస్తుంది. దీనికి భిన్నంగా నడుచుకుంటే ముందుముందు సమస్యలు ఎదురవుతాయి.



★★★

నా భర్తకు దాదాపు 15 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నది. తాను కష్టపడిన సంపాదనతో కొన్న సొంత ఇల్లు, కొన్ని భూములు ఏర్పరుచుకున్నారు. నాకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు గలరు. అందరికి వివాహాలయ్యాయి. నా భర్త 5 సంవత్సరాల ముందు ఒక వీలునామా వ్రాసి వాళ్ళ అన్న కొడుకు దగ్గర పెట్టుకొన్నాడు. ఈ మధ్య కాలంలో అనగా 2 సంవత్సరాల క్రితం నా భర్త చనిపోయినాడు. ఆ తరువాత నా పిల్లలు ఎవరి సంసారం వాళ్ళు చూచుకొనుచూ నన్ను సరిగా పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై నా కుమారులను, కోడళ్ళను అందరినీ పిలిపించి గ్రామ పెద్దల ద్వారా పంచాయితీ పెట్టగా ఎవరి కష్టాలు వాళ్ళు ఏకరువు పెట్టుచున్నారు కానీ, నా గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇది చూచిన గ్రామ పెద్దలు ఒక నిర్ణయం చేసి కాగితం వ్రాసి ఇచ్చిన్నారు. అది ఏమనగా నీ భర్త సంపాదించిన ఆస్తుల మొత్తం పై నీకు చట్ట ప్రకారంగా హక్కు గలదు. కావున ఈ భూమిని అనుభవించు కొనిగానీ, కౌలుకు ఇచ్చుకొని దాని ద్వారా గానీ నీ పోషణ చేసుకోమన్నారు. దానికి వీలుగానిచో కొంత ఆస్తి అమ్ముకోవాలని వ్రాసి ఇచ్చినారు. దీనికి నా కుమారులు ఎలాంటి ఆభ్యంతరం చెప్పలేదు. దీని అధారంతో నేను కొంత భూమి అమ్ము కొనుటకు పెట్టగా, నా భర్త అన్న కొడుకు అభ్యంతరం చేసినాడు. అది ఏమనగా మా బాబాయి నీకు వీలునామా వ్రాసినాడు గానీ దానిలో అమ్మడానికి వీలు లేదు అని వ్రాసినాడు. కావున ఆలాంటి భూమిని నీవు అమ్మడానికి వీలులేదు అని కోర్టులో నాపై కేసు వేసినాడు. దీని గూర్చి నాకు గల అధికారం నా భర్త ఆస్తులు న్యాయపరంగా వారసురాలుని కనుక నాకు అమ్ముకోవడం, జరుగు విధముగా న్యాయపరంగా హక్కు గూర్చి చెప్పుతూ... ఒకవేళ నా భర్త వ్రాసిన వీలునామా రిజిష్టరు కానిచో దానికి గల హక్కులు చెప్పగలరు.

– అనసూయమ్మ, వనపర్తి

మీ భర్త కష్టపడి సంపాదించిన ఆస్తికి తప్పక చట్ట పరంగా వారసురాలు మీరే. అదే విధంగా సర్వహక్కులు మీకు గలవు. గానీ ఇక్కడ మీ భర్త వ్రాసిన వీలు నామా రిజిష్టరు కావలసిన అవసరం లేదు. దాని ని తెల్ల పేపరుపై వ్రాసినా అది న్యాయపరంగా చెల్లుబాటు అవుతుంది. అలాంటి వీలునామా రిజిష్టరు కానిది చెల్లవు అని ఎక్కడా లేదు. అందువలన మీరు మీ భర్త అన్న కొడుకు దగ్గరకు వెళ్ళి మీ భర్త వ్రాసిన వీలునామాలోని పరిమితులు, షరతు లు, మీకు గల హక్కులు పరిశీలించ గలరు. ఆలాంటి షరతులను బట్టి మీకు మీ భర్త ఆస్తు లపై హక్కుగలదు. అదే విధంగా ఈ మధ్య కాలంలో ఒక కేసులో... భర్త ఉమ్రా రావ్ సింగ్ నుంచి విల్లు ద్వారా సంక్రమించిన ఇం టి స్థలాన్ని అమ్ముకొనుటకు వితంతువుగా ఉన్న వదిన ధన్‌వతికి హక్కు లేదంటూ జగన్ సింగ్ అనగా అమె భర్త యొక్క తమ్ముడు సు ప్రీమ్ కోర్టులో సవాలు చేయగా క్రింద గల అ లహబాద్ హై కోర్టులు జగన్‌సింగ్ అనగా ఆమె మరిది కేసు కొట్టి వేయగా దానిని సుప్రీం కోర్టు మాత్రం వీలునామాలోని షరతుల్ని బట్టి ఆ ఇల్లు అమ్మడానికి వీలులేదు. ఇది ఆమె భర్త ఆస్తి అయినందున చట్ట ప్రకారం వారసు రాళ్ళు, హక్కుదార్లు అయిన వీలునామా ప్రకారం అమ్మడానికి పి. సదాశివం సభ్యులుగా ఉన్న ధర్మాసనం వివరణ ఇచ్చినది. అక్కడ వీలునామా ద్వారా వచ్చిన ఆస్తులు పూర్తిస్థాయిలో హక్కు కలదు అని చెప్పవచ్చును.

★★★

నాకు 1989లో వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలు. నా భార్య... పిల్లల్ని తీసుకుని తల్లి గారింటికి వెళ్ళిపోయి దాదాపు 8 మాసాలవు తున్నది. తల్లిగారి ఇంట్లో పిల్లలను వదిలిపెట్టి ఎక్కడికి వెళ్ళిందో తెలియదు. మా అత్తమామలను అడిగితే మాకు తెలియదని చెబుతున్నారు. కానీ సరైన కారణం చెప్పడం లేదు. దీనికి న్యాయ పరిష్కారం చెప్పండి.

– వీరేంద్ర, కరీంనగర్

మీ భార్య మీతో గొడవ పడ్డట్లు గాని, అక్రమ సంబంధం ఉన్నట్లు గాని ఇతర కారణాలేవీ చెప్పలేదు. ఏ కారణం చెప్పకుండా మీ భార్య మీ నుంచి దూరంగా ఎందుకు వెళ్ళిందో తెలీడం లేదు. కనీసం మీ అత్తమామలు కూడా చెప్పడం లేదు. కనుక భార్యను సంసారానికి రమ్మని కాంజుగల్ రైట్స్ మేరకు ఫామిలీ కోర్టు ద్వారా భార్యను పిల్లలను అడిగే హక్కు మీకుంది. లేదా మీ అత్తమామలపై అనుమానముంటే పోలీసు కేసు పెట్టండి. ఇదే కాక మానవహక్కుల సమాచారం కింద చైర్మన్‌కు లెటర్ రాస్తే మీకు న్యాయం జరుగుతుంది.

నిర్వాంతర్యామి జ్యోతిష్యం

మూడవ భాగం : –ఇప్పుడు మనం అసలు విషయానికి వద్దాం. క్రాంతి చక్రాన్ని భచక్రం అంటారు. ఆకాశంలో మినుకు మినుకుమంటూ ప్రకాశించేది నక్షత్రం. ఇవి స్వయంప్రకాశాలు. విశ్వాంతరాళాల్లోకి వెలుగును వేడిని వెలువరిస్తుంటాయి. రవి మార్గం వెంట కనిపించే 27 నక్షత్ర మండలాలు గ్రహాలు పయనించే దారిలో వున్నాయి. ఈ నక్షత్రాల గుంపును కాంతి మార్గం అంటారు. గ్రహాలు ప్రయాణంచేసే దారిలో ఉండే తారలను మాత్రమే నక్షత్రాలుగా పరిగణనలోకి తీసుకొంటారు. కొన్ని భాగాలు కలిస్తే నక్షత్రమవుతుంది. వీటినే మనం జ్యోతిష సంబంధమైన గణితంలో ఉపయోగించుకుంటున్నాం. కొన్ని నక్షత్రాలు కలిస్తే రాశి. కొన్ని రాశులు కలిసి భచక్రం. ఒక్కొక్క గుంపు నక్షత్రాలకు ఒక్కొక్క పేరు వుంది. అవి 27 నక్షత్రాలు. ఈ 27 నక్షత్ర మండలాలు గ్రహాలు పయనించే మార్గానికి సమీపంలో వున్నాయి. ఆ మార్గాన్నే భచక్రమంటారు. దానిని 360 డిగ్రీలుగా విభజించారు. 30 డిగ్రీలు ఒక రాశి చొప్పున 12 రాశులుగా విభజించారు అవి 1. మేషం, 2. వృషభం, 3. మిధునం, 4. కర్కాటకం, 5. సింహం, 6. కన్య, 7. తుల. 8. వృశ్చికం. 9. ధనుసు 10. మకరం. 11. కుంభం. 12. మీనం. ఈ రాశులు ఆయా ఆకారాల్లో భాసిస్తూ వుంటాయి. నక్షత్రాలు 27. ఒక్కొక్క నక్షత్రానికి 4 పాదాలు. ఒక్కొక్క పాదం 3 డిగ్రీల 20 నిమిషాల చొప్పున ఒక నక్షత్రానికి 4 పాదాలు కనుక 13 డిగ్రీల 20 నిమిషాలు. ఆ లెక్కన 9 పాదాలకు 30 డిగ్రీలు ఒక రాశిలో వస్తాయి. 27X4=108. అంటే మొత్తం 108 పాదాలు. వీటిని 12 రాశులకు పంచగా ఒక్కొక్క రాశిలో 9 పాదాలు వస్తాయి. 9X12=108.

ఇప్పుడు మనం ఈ నక్షత్రాల, రాశుల అధిపతులు వాటి నామ ఔచిత్యము, ఆకృతులు, స్వభావాలు తెలుసుకుందాం. మొట్టమొదటగా 1. అశ్వని నక్షత్రం– తురగముఖాశ్వనీ త్రీణి. అంటే గుర్రపు ముఖమును పోలి 3 నక్షత్రములు కలిసి వుంటాయి. దీనికి అశ్వనీ దేవతలు అధిపతులు. 2. భరణీ నక్షత్రం– భరణీ యోనిత్రీణి. ఇది కూడా 3 నక్షత్రములతో యోని ఆకారం కలిగి వుంటుంది. దీనికి యముడు అధిపతి. 3. కృత్తిక– కృత్తికాక్షురాషట్కం – ఇందులో మంగలికత్తి ఆకారంలో 6 నక్షత్రములు వుంటాయి. దీనికి అగ్ని ఆధిపతి. అశ్వని 4 పాదాలు, భరణి 4 పాదాలు, కృత్తికా నక్షత్రములో మొదటి పాదం మేషరాశిలో వుంటాయి. (అశ్వని భరణి కృత్తికా పాదం మేషం) ఇక రాశి విషయానికి వస్తే ఈ రాశి గొఱ్ఱె ఆకృతిలో వుంటుంది. అజ, క్రియ, చాగము, బస్తము, తూబురము, విశ్వభేషజి, ఆద్య, చాగి రయము, అని పర్యాయ పదాలున్నాయి. వీటిని విశ్లేషిస్తే

మేషము :– స్పర్ధకు దిగేది

బస్తము :– హింసించబడేది (మేకపోతు)

చాగము :– రోగాలను చెరిచేది.

అజము :– తిరుగుతుండేది

చాగి :– రోగాలను చెరిచేది (మేక)

అద్య– రాశులలో మొదటిది కొమ్ములు వచ్చే కాలం వచ్చిన రాని గోవుకు, మీసాలు వచ్చే వయసు వచ్చినా రాని పురుషునికి తూబుర: అని పేరు. కొమ్ములు లేనిది, గడ్డం వున్నా మీసాలు లేనిది అయినందువలన దీనికి తూబుర అనే పేరు కూడా వుంది. వేగాన్ని తెలిపేది కనుక రయ: అను పదము మొదలైన పేర్లు పర్యాయ పదాలైనవి. మేషరాశిలో వుట్టిన వారికి రాశి బలం వున్నవుడు పై పేర్లను సూచించే లక్షణాలు వుండవచ్చు. అంతేగాక ఈ రాశి వారు ఆలోచించకుండా పనిచేస్తారు. తొందరగా కోపం వస్తుంది. ఎరువురంగు కలిగి వుంటారు. అగ్నితత్వం, రజోగుణం కలిగి వుంటారు. ఈ రాశికి కుజుడు అధిపతి.

ఇక 4వ నక్షత్రం రోహిణి :– శకటం పంచరోహిణి అంటే ఇది శకటాకారంలో 5 నక్షత్రాలతో వుంటుంది. దీనికి అధిపతి ప్రజాపతి. 5వది మృగశిర– మృగశిరా శీర్షం త్రయం అనగా ఇది మూడు నక్షత్రములు కలసి వుంటుంది. దీనికి చంద్రుడు అధిపతి.

కృత్తికాత్రయోః రోహిణి మృగశిరార్ధం వృషభం (కృత్తిక 2,3,4, రోహిణి 01,2,3,4, మృగశిర 1,2, పాదాలు వృషభరాశిలో వుంటాయి) ఈ రాశి ఎద్దు ఆకారం పోలి ఉంటుంది. దీనికి ఉరువు, గోవు, వృషభము, ఉక్షము, అనడ్వాహము, సౌరభేయము, దూరక్షోభి అనే పర్యాయ పదములు కలవు.

వృష :– వృషభము రేతస్సును వర్షించునది.

అనడ్వాహము :– బండిని లాగునది.

గోవు :– చిరకాలము నడచునది.

ఉరువు :– పెద్ద ఆకారము కలది. తదితర నామములను బట్టి ఈ రాశి వారికి ఈ లక్షణములతో పాటు సక్రమమైన నిర్ణయం వుంటుంది. తెలువు రంగు, మృదు స్వభావం, భూతత్వం రజోగుణం కలిగి వుంటారు. ఎత్తుగా వుంటారు. ఈ రాశికి శుక్రుడు అధిపతి.

ఇక 6వది ఆర్ద్ర :– ఆర్ద్రాప్రవాళ మేకం. ఇది పగడం ఆకారంలో ఒక్క నక్షత్రమే వుంటుంది (మతాంతరంలో 4 అని) దీనికి ఆ రుద్రుడే అధిపతి. ఈ ఆరుద్రా నక్షత్రం గురించి చెప్పాలంటే చాలావుంది.

లక్ష్మి– శివుడు, విష్ణువు– లలిత ఒకే తత్వం. ఈ నక్షత్రంలో వివాహం లయమౌతుంది.

ఆర్ద్ర అనగా తడి–చెమ్మ. ఇది అగ్ని నుంచి వుడుతుంది. కలలో నీరు కనిపిస్తే ధన సూచన. ఆర్ద్రా ప్రవాళమేకం అని పగడం వలే ఒక నక్షత్రమువలే కనపడిననూ అది 4 నక్షత్రముల సమ్మేళనమని చెప్పబడుచున్నది. గరిమనాభి చుట్టు ఈ నాలుగు నక్షత్రములు వేగముగా తిరుగుచు ఒకే నక్షత్రమువలె చూపరులను భ్రమింపచేయుచున్నది. సూక్ష్మదర్శినికి తప్ప అందని రీతిలో ఒక చక్రమువలె తిరుగు చున్నది. విష్ణువు సంపద నివ్వడు, అలాగే పార్వతి శక్తిస్వరూపిణి. లక్ష్మి అన్ని సంపదలకు అధిదేవత. కోరినంతనే వెనుక ముందులాలోచింపకయే వరములనిచ్చే బోళాశంకరుడు శివుడు. లక్ష్మికి స్వర్ణాభర ణములు శివునకు భస్మవిలేపనము ఇదే నిత్యానిత్యము– భావాభావ సమ్మేళనము. స్వర్ణము ఎన్ని సార్లు కరిగించిననూ తరగదు వన్నె కోల్పోదు. అగ్ని నుంచి వుట్టిన నీటికి మాత్రమే ఆ అగ్నిని చల్లార్చగల శక్తి వుంది. అగ్ని నుంచి నీరు, నీటి వలన వృక్షాదులు వాటి నుంచి వచ్చిన ఆహారము స్వీకరించి ప్రాణికోటి ఈ భూమి మీద మనగలుగుతున్నది. ఒకదానికొకటి ఆధారభూతమై చక్రము వలె తిరుగుచునే యున్నది. అటులనే విష్ణువు వక్షస్థల మున నిండి యున్నది లక్ష్మి.

డా. వి.వి రవి - వి. భానుమతి
శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ
సెల్ నం. 95732 51184

అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు, వినయంగా వుండడం మంచిది కాదు. కానీ అందరూ నిన్ను ప్రశంసిస్తూన్నప్పుడు వినయంగా వుండడం మాత్రం చాలా అరుదయిన విషయం. -సెయింట్ బెర్నార్డ్





జీరో సైజ్ బెబో

అందాల భామ కరీనా కపూర్.. బాలీవుడ్ కి చాలానే సంగతులు నేర్పించింది. జీరో సైజ్ అందాలను ఈమె పరిచయం చేయగా.. ఇంకా ఆ ట్రెండ్ కంటిన్యూ అవుతూనే ఉంది. అయితే.. గతేడాది అమ్మగా మారిన కరీనా.. గర్భంతో ఉన్నపుడు కూడా బాగానే షూటింగ్స్ చేసింది.

కొన్ని నెలలుగా తన కుటుంబానికే సమయం కేటాయించిన అందాల బెబో.. ఇప్పుడు మళ్లీ తన పూర్వ రూపాన్ని సంతరించుకుంటోంది. గర్భం కారణంగా లావైన శరీరాన్ని.. తిరిగి సాధారణ స్థాయికి తెచ్చుకునేందుకు కరీనా బాగానే కష్టపడుతోంది. రీసెంట్ గా ఓ ఈవెంట్‌లో ఈమెను చూసి చాలా మంది షాక్ అయిపోయారు కూడా. బ్లాక్ అండ్ గోల్డ్ కలర్ లో డిజైన్ చేసిన డ్రెస్ లో మెరిసిపోయింది కరీనా. తన స్టైల్ లో కొద్దిగా క్లీవేజ్ అందాలను కూడా ఆరబోసేస్తూ.. మళ్లీ గ్లామర్ రూట్ లోకి తను వచ్చేస్తున్నట్లు చెప్పకనే చెప్పింది.

బిడ్డను ప్రసవించిన ఆరు నెలల సమయంలోనే.. తిరిగి ఇంత స్లిమ్‌గా మారిపోవడం చూసి.. బెబో ఈజ్ బ్యాక్ అనుకుంటున్నారు చాలామంది. మెల్లమెల్లగా మళ్లీ తన పాత రూపాన్ని తెచ్చేసుకుంటున్న కరీనాకి.. పాత లుక్ ను తెచ్చుకోవాలంటే ఇంకా కొన్ని వంపులు సంతరించుకోవాలి కానీ.. ఈ భామకు అందుకోసం పెద్దగా సమయం పట్టకపోవచ్చు.

చందమామకి మరో ఛాన్స్




తెలుగులో ఒక హీరోయిన్ ఒక ఐదు ఏళ్ళు నటించడమే గగనం అవుతున్న రోజులలో ఏకంగా పది ఏళ్ళు టాప్ హీరోయిన్ గా ఉంటూ 50 సినిమాలాలో నటించడం అనేది పెద్ద విషయమే కదా. మరి అలాంటి అరుదైన రికార్డుని నెలకొల్పింది కాజల్ అగర్వాల్. ఖైదీ 150 సినిమా ముందు కాజల్ ఏమి అంతా బిజీగా లేకపోయినా హిందిలో ఒకటి తమిళ్లో ఒకటి చేసుకుంటూ ఉంది. ఖైదీతో మళ్ళీ కాజల్ పూర్తి బిజీ హీరోయిన్ అయ్యింది. అవకాశాలు ఇంకా తగ్గుతున్నాయి అన్న సమయంలో మెగాస్టార్ మూవీ అలానే తమిళ్ స్టార్ హీరో సినిమాలాలో అవకాశం పట్టేసింది.

ఈ ఏడాదిలో సుమారుగా మూడు సినిమాలు విడుదల కావచ్చు ఆమె చేసిన వాటిలో. ఇప్పుడు మరో తెలుగు స్టార్ హీరో సినిమాలో నటించే అవకాశం వచ్చిందట. నాగార్జున హీరోగా నటిస్తున్న రాజు గారి గది2 సినిమాలో ఒక కెమియో రోల్ చేస్తోందట అమ్మడు. అయితే పాత్ర ఏంటి అది ఎలా ఉండబోతుంది అనేది గోప్యంగా ఉంచుతున్నారు. దీని కోసం ఒక పది రోజులు షూటింగ్ కూడా చేసింది అని తెలుస్తుంది. రాజు గారి గది 2 హారర్ కామెడీ శైలిలో ఉండబోతుంది. ఈ సినిమాలో నాగార్జున తో పాటుగా వెన్నెల కిశోర్ – ప్రవీణ్ కూడా నటిస్తున్నారు. సమంతా – సీరత్ కపూర్ మరో ప్రధాన పాత్రలలో నటిస్తున్నారు. షూటింగ్ 99% పూర్తయ్యిందనే అని చెబుతున్నారు రాజు గారి గది యూనిట్. అంటే కాజల్ రోల్ ఏ విధంగా తీశారో మరి?

కాజల్ అగర్వాల్ ఇప్పుడు తన సినిమా నేనే రాజు నేనే మంత్రి విడుదల కోసం ఎదురుచూస్తుంది. రానా తో కాజల్ కెమిస్ట్రీ ఇప్పటికే మంచి హాట్ టాపిక్ అయ్యింది. సినిమా కూడా కొత్తగా ఉండబోతుందిని షూట్ మొదలుపెట్టినప్పటి నుండి చెబుతూనే ఉన్నారు. ఇక కళ్యాణ్ రామ్ ఎమ్మెల్యే లో కూడా కాజల్ నటిస్తోంది.

పరిపాలించడంకన్నా, ఒకరికి విధేయుడుగా వుండటమే అన్ని విధాల ఉత్తమం. -థామస్ ఎ.కెంపిస్

జనం..జనం..ప్రభంజనం



జనం... జనం... ప్రభంజనం!

జనం... జనం... ప్రభంజనం!.. జనాభా విస్ఫోటనం ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక సమస్యలకు మూలకారణం. జనాభా పెరుగుతున్నా భూమి పెరగదు. ఆహార ఉత్పత్తి పెరగడంలేదు. ఆహారం కొరత ఎదుర్కోంటోంది ప్రపంచం. అందుకే చాలామందికి తిండి దొరకడం కష్టమై పోతోంది. కాబట్టి ఈ విషయంలో ప్రజల్ని చెతన్యవంతం చేయడానికి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవం

- భయపెడుతున్న జనాభా పెరుగుదల
- ప్రతి సెకనుకు ఐదుగురు జననం
- 2100 నాటికి ప్రపంచ జనాభా 11.2 బిలియన్లు
- 2025 నాటికి జనాభాలో మనమే నెంబర్ వన్!
- జనాభా నియంత్రణ అందరి భాద్యత
- ఒక బిడ్డ ముద్దు – రెండో బిడ్డ వద్దు

ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు, తరుగుదలకు సంబంధించిన విషయాల గురించి ప్రజలలో చలనం తెచ్చేందుకుగాను ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో దీనిని ప్రారంభించింది. ఇక అప్పటినుంచి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది జూలై 11వ తేదీన ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. ప్రపంచ జనాభాలో 40 శాతం మూడవ ప్రపంచ దేశా లైన ఇండియా, చైనాలలోనే ఉన్నారు. ప్రపంచ జనాభా ప్రతి సంవత్సరం 9 కోట్ల 20 లక్షలు అదనంగా పెరుగుతోంది. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన జనాభా నివేదిక ప్రకారం ఈ శతాబ్దానికి ప్రపంచ జనాభా 700 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఆ రోజునుంచి 20 సంవత్సరాల తరువాత జూలై 11, 2007లో చూస్తే ప్రపంచ జనాభా 6,602, 226,175కు చేరుకున్నట్లు ఐరాస వెల్లడించింది. ఆ తరువాత... 2008 జూన్ 28 నాటికి ప్రపంచ జనాభా 6.7 బిలియన్ల వద్ద ఉండగా, 2012 నాటికి 7 బిలియన్లను చేరుకుంటుందని ఐ.రా.స తెలిపింది. మరో యాభై ఏళ్లలో ప్రపంచ జనాభా 9 బిలియన్లను చేరే అవకాశముందని కూడా సమితి పేర్కొంది. ప్రస్తుతం అమెరికా 304 మిలియన్ల జనాభాతో మూడో స్థానంలో ఉండగా... చైనా, భారత్‌లు మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం శాతాన్ని ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. 2050 నాటికి ప్రపంచ జనాభా 9.1 బిలియన్లకు చేరుకుంటుందని... ఇక రాబోయే ఏడేళ్లలో చైనా జనాభాను భారత్ మించిపోయే అవకాశం ఉన్నదని నివేదికలో పేర్కొన్నది. 2050 నాటికి యూనైటెడ్ నేషన్స్ కంటే నైజీరియా జనాభా అధికమయ్యే అవకాశం ఉందని పేర్కొన్న నివేదిక.. నైజీరియా ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న మూడో దేశంగా నిలిచే అవకాశం ఉందని తెలిపింది. ప్రతి ఏడాది ప్రపంచ జనాభాకు 83 మిలియన్ల మంది జమ అవుతున్నట్లు చెప్పింది. 2030 నాటికి 8.6 బిలియన్లు, 2050 నాటికి 9.8 బిలియన్లు, 2100 నాటికి 11.2 బిలియన్లకు ప్రపంచ జనాభా చేరుకోనున్నట్లు నివేదికలో వెల్లడించింది. అదేసమయంలో వచ్చే 50ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా మహిళల సంతానోత్పత్తి శాతం సరాసరిగా 2.5 నుంచి 2.1కి పడిపోతుందని తమ గణాంకాల్లో వెల్లడైందని సమితి తెలియజేసింది. ఐక్యరాజ్య సమితి జనాభా విభాగం వారి అంచనా ప్రకారం.. 1800 నాటికి ప్రపంచ జనాభా ఒక బిలియన్ లోపే ఉంది. తరువాతి బిలియన్ పెరగడానికి 123 సంవత్సరాలు పట్టింది. ఐతే 33 సంవత్సరాలలోనే ఇంకో బిలియన్ పెరిగింది.



జనాభా దినోత్సవ ఉద్దేశం

భూమిపై మానవజాతి అతి వేగంగా పెరిగిపోతున్న నేపథ్యంలో జనాభా నియంత్రణ, స్థిరీకరణ లాంటి అనేక విషయాలపై జనంలో అవగాహన పెంచడం, చైతన్యం తీసుకురావడం జనాబా దినోత్సవ ముఖ్యోద్దేశం. భూమిపై ఉన్న జీవరాసులలోకెల్లా మానవజాతి అత్యంత తెలివైనది. మానవుడు తను జీవించడానికి ప్రకృతి సిద్ధమైన వనరులను, భూ, జల సంపదను వాడినంతగా మరే ప్రాణి వాడదు అన్నది జగమెరిగిన సత్యం. అంతేకాదు మానవులు తన మనుగడ కోసం, అవసరాల కోసం, విలాసాల కోసం ఇతర ప్రాణులను కూడా సహజ వనరులతోపాటు సమూహంగా నాశనం చేస్తున్నారు. మానవుడు తన అవసరాలు, విలాసాల కోసం అద్భుతాలను సృష్టిస్తున్నాడు. ఈ పరివర్తన వెనుక ప్రకృతి వనరుల నిర్మూలన, పశు, పక్ష, వృక్ష జాతి వినాశనం, బలిదానాలున్నాయన్న నగ్నసత్యాన్ని మరిచిపోతున్నాం. జనాభాకు, పర్యావరణానికి ప్రత్యేక సంబంధం ఉంది. విశ్వంలో మూడొంతులు నీరు ఉంటే ఒక వంతు భూమి ఉంది. జనాభా ఇంతై... ఇంతింతై... అన్నట్లుగా పెరిగిపోతే జగమంతా జనమయమైతే ఏం జరుగుతుంది? భూ మాత భారం ఎంతని మోస్తుంది? పర్యావరణ, వాతావరణ, వనరుల స్థితిగతులు ఏమౌతాయి? ప్రజల జీవన ప్రమాణాల పయనం ఎలాగుంటుంది? అంతా అగమ్యగోచరం. ప్రమాదకరం. అధిక జనాభావల్ల కలిగే దుష్ఫలితాల నివారణ పథకాలు, దిద్దుబాటు చర్యలు, కట్టుబాట్లను కనుక్కోవాల్సిన సమయం. ఈ ఆలోచనలు ప్రపంచ గణాంక శాస్త్రవేత్తలను, జనాభా నియంత్రణ నిపుణులను సుమారు అర్ధశతాబ్దం క్రితమే జాగరూకల్ని చేసాయి. అప్పటి నుంచి ప్రపంచ జనాభాను కట్టుదిట్టం చేయాలని, తద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని ప్రపంచ దేశాలలో చర్యలు మొదలైనాయి. హద్దూ, అదుపులేకుండా పెరిగే ప్రపంచ జనాభాను పరిశీలిస్తే ఎంతటి ప్రమాద స్థాయికి చేరుకుందో బోధ పడుతుంది. జనాభా అతిగా పెరగడం వలన కలిగే దుష్ఫలితాలు, వాటి నివారణ, జనాభా నియం త్రణ, స్థిరీకరణ, సంక్షేమ పథకాల రచన, మానవత నూతన సూత్రాల రూపకల్పన ప్రస్తుతం ప్రపంచం ముందున్న పను సవాల్. వీటిని ప్రజలలోకి తీసుకొనివెళ్ళి, వారిని చైతన్యవంతులుగా చేయడం కూడా అందరి బాధ్యత.. 1995 నుంచి 2000 మధ్య కాలం లో ప్రతి ఏడాది 7.8 కోట్ల మంది చొప్పున జనాభా పెరిగింది. శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో గణీయమైన అభివృద్ధి, ఆహార పదార్థాల ఉత్ప త్తితోపాటు మరణాల రేటు తగ్గిపోవడం, ఈ పెరుగుదలకు ముఖ్య కార ణాలుగా పరిశోధకులు తేల్చారు. అయితే ఇక్కడ గమ నించవలసిన ముఖ్య విషయం ఒకటుంది. జనాభా పెరుగుదల ఆహార పదార్థాల ఉత్పత్తి పెరుగుదలకంటే చాలా ఎక్కువగా ఉంటోంది. అందు వల్ల డిమాండ్ అధికంగా పెరిగి సప్లై తగ్గుమొహం పట్టడంతో ధరలు పెరిగిపోతున్నాయి. డిమాండ్ ,సప్లైల మధ్య అగాథం పెరిగిపోతోంది. పర్యవసానంగా ఉన్నవాడు కొనుక్కో గలుగుతున్నాడు. లేనివాడు ఆకలికి గురి అవుతున్నాడు. కనుక ప్రపంచంలో అనేకచోట్ల ఆకలిచావులు సంభవిస్తు న్నాయి. ఆఫ్రికా దేశాలలో సంభవించే లక్షల ఆకలిచావులే దీనికి సాక్షీ భూతాలు. ప్రకృతి వనరులకు సహజ సంపదలకు, జల, భూ వనరులకు ఒక పరిమితి ఉంది. ఆ పరిమితికి మించి జనాభా ఉంటే నిరుపయోగ స్థాయికి చేరుకుంటాయి. పైగా మితిమీరిన సేద్యం, వినియోగం, దుర్వి నియోగం వలన భూసారం తగ్గి తరుగుదల కాలుష్యం చోటు చేసుకుంటాయి. సంపదలు సరిపోవు. పనికిరావు. ఆపైన దారిద్ర్యము, ప్రకృతి వైపరీత్యాలతోపాటు ఒకరినొకరు దోచుకోవడాలు, మోసాలు, దౌర్జనా ్యలు, దొంగతనాలు చోటు చేసుకుంటాయి. సమాజం అదుపు తప్పుతుంది.

ప్రపంచ జనాభాను కట్టుదిట్టం చేయాలని, తద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని ప్రపంచ దేశాలలో చర్యలు మొదలైనాయి. హద్దూ, అదుపులేకుండా పెరిగే ప్రపంచ జనాభాను పరిశీలిస్తే ఎంతటి ప్రమాద స్థాయికి చేరుకుందో బోధ పడుతుంది. జనాభా అతిగా పెరగడం వలన కలిగే దుష్ఫలితాలు, వాటి నివారణ, జనాభా నియం త్రణ, స్థిరీకరణ, సంక్షేమ పథకాల రచన, మానవత నూతన సూత్రాల రూపకల్పన ప్రస్తుతం ప్రపంచం ముందున్న పను సవాల్. వీటిని ప్రజలలోకి తీసుకొనివెళ్ళి, వారిని చైతన్యవంతులుగా చేయడం కూడా అందరి బాధ్యత.. 1995 నుంచి 2000 మధ్య కాలం లో ప్రతి ఏడాది 7.8 కోట్ల మంది చొప్పున జనాభా పెరిగింది. శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో గణీయమైన అభివృద్ధి, ఆహార పదార్థాల ఉత్ప త్తితోపాటు మరణాల రేటు తగ్గిపోవడం, ఈ పెరుగుదలకు ముఖ్య కార ణాలుగా పరిశోధకులు తేల్చారు. అయితే ఇక్కడ గమ నించవలసిన ముఖ్య విషయం ఒకటుంది.



ప్రతి సెకనుకు ఐదుగురు జననం..

పపంచంలో ప్రతి సెకనుకు అయిదుగురు పుడుతుంటే, ఇద్దరు చనిపోతున్నారు. అంటే సెకనుకి ముగ్గురు చొప్పున జనాభా పెరుగుతోందన్న మాట. ప్రతి 40 ఏళ్లకీ జనాభా రెట్టింపు అయ్యే పరిస్థితి ఉందిప్పుడు. క్రీస్తు శకం 1000వ శతాబ్దంలో ప్రపంచ జనాభా కేవలం 40 కోట్లు మాత్రమే. 1850లలో మొదటిసారి జనాభా వందకోట్లను దాటింది. అక్కణ్నించి కేవలం 150 ఏళ్ల కాలంలోనే 650 కోట్లను దాటేసింది. వచ్చే యాభై ఏళ్లలో 900 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ప్రతి రోజు 4,00,000 మంది పుడుతుంటే 1,40,000 మంది చనిపోతున్నారు. ప్రపంచ జనాభాలో ఒక్క ఆసియా ఖండంలోనే 40 శాతం మంది అంటే మూడు వందల కోట్ల ఎనభై లక్షల మంది నివసిస్తున్నారు. ఆఫ్రికాలో 12 శాతం, యూరోప్ దేశాల్లో 11 శాతం, ఉత్తర అమెరికాలో 8 శాతం, దక్షిణమెరికా 5.3 శాతం, ఆస్ట్రేలియాలో 0.3 శాతం ప్రజలు జీవిస్తున్నారు. మన దేశం విషయానికి వస్తే 1750లో జనాభా పన్నెండున్నర కోట్లు మాత్రమే ఉండేది. 1941 కల్లా 38.9 కోట్లు అయ్యింది. అదే ఇప్పుడు 112 కోట్లకు చేరింది.

పపంచంలో ప్రతి సెకనుకు అయిదుగురు పుడుతుంటే, ఇద్దరు చనిపోతున్నారు. అంటే సెకనుకి ముగ్గురు చొప్పున జనాభా పెరుగుతోందన్న మాట. ప్రతి 40 ఏళ్లకీ జనాభా రెట్టింపు అయ్యే పరిస్థితి ఉందిప్పుడు. క్రీస్తు శకం 1000వ శతాబ్దంలో ప్రపంచ జనాభా కేవలం 40 కోట్లు మాత్రమే. 1850లలో మొదటిసారి జనాభా వందకోట్లను దాటింది. అక్కణ్నించి కేవలం 150 ఏళ్ల కాలంలోనే 650 కోట్లను దాటేసింది. వచ్చే యాభై ఏళ్లలో 900 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ప్రతి రోజు 4,00,000 మంది పుడుతుంటే 1,40,000 మంది చనిపోతున్నారు. ప్రపంచ జనాభాలో ఒక్క ఆసియా ఖండంలోనే 40 శాతం మంది అంటే మూడు వందల కోట్ల ఎనభై లక్షల మంది నివసిస్తున్నారు. ఆఫ్రికాలో 12 శాతం, యూరోప్ దేశాల్లో 11 శాతం, ఉత్తర అమెరికాలో 8 శాతం, దక్షిణమెరికా 5.3 శాతం, ఆస్ట్రేలియాలో 0.3 శాతం ప్రజలు జీవిస్తున్నారు. మన దేశం విషయానికి వస్తే 1750లో జనాభా పన్నెండున్నర కోట్లు మాత్రమే ఉండేది. 1941 కల్లా 38.9 కోట్లు అయ్యింది.



మరో యాభై ఏళ్లలో ప్రపంచ జనాభా 9 బిలియన్లను చేరే అవకాశముందని కూడా సమితి పేర్కొంది. ప్రస్తుతం అమెరికా 304 మిలియన్ల జనాభాతో మూడో స్థానంలో ఉండగా... చైనా, భారత్‌లు మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం శాతాన్ని ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. 2050 నాటికి ప్రపంచ జనాభా 9.1 బిలియన్లకు చేరుకుంటుందని... ఇక రాబోయే ఏడేళ్లలో చైనా జనాభాను భారత్ మించిపోయే అవకాశం ఉన్నదని నివేదికలో పేర్కొన్నది. 2050 నాటికి యూనైటెడ్ నేషన్స్ కంటే నైజీరియా జనాభా అధికమయ్యే అవకాశం ఉందని పేర్కొన్న నివేదిక.. నైజీరియా ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న మూడో దేశంగా నిలిచే అవకాశం ఉందని తెలిపింది. ప్రతి ఏడాది ప్రపంచ జనాభాకు 83 మిలియన్ల మంది జమ అవుతున్నట్లు చెప్పింది. 2030 నాటికి 8.6 బిలియన్లు, 2050 నాటికి 9.8 బిలియన్లు, 2100 నాటికి 11.2 బిలియన్లకు ప్రపంచ జనాభా చేరుకోనున్నట్లు నివేదికలో వెల్లడించింది. అదేసమయంలో వచ్చే 50ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా మహిళల సంతానోత్పత్తి శాతం సరాసరిగా 2.5 నుంచి 2.1కి పడిపోతుందని తమ గణాంకాల్లో వెల్లడైందని సమితి తెలియజేసింది.

2025 నాటికి మనమే నెంబర్ వన్..


గతమార్చి 1వ తేదీ నాటికి మన దేశ జనాభా 121,01,99,422. అందులో పురుషులు సుమారు 62 కోట్లు కాగా, స్త్రీలు సుమారు 58 కోట్లకు పైచిలుకు. గత పదేళ్ళ కాలంలో మన దేశ జనాభా 18.1 కోట్లు పెరిగింది. మన దేశ జనాభా అమెరికా, ఇండోనేషియా, బ్రిజెల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, జపాన్ దేశాల మొత్తం జనాభాతో సమానం. మన దేశం జనాభా పెరుగుదల ఇదే రీతిలో కొనసాగితే 2025 నాటికల్లా భారత్ చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభాగల దేశంగా ఆవిర్భవించడం తథ్యం గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు, జనస్థిరీకరణ, నియంత్రణకు పూనుకవాలి. లేదా ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యము, కరువు రక్కసులు పడగలిప్పే ప్రమాదం పొంచి ఉంది.

ఒక బిడ్డ ముద్దు – రెండో బిడ్డ వద్దు

ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మనదే. 1950లోనే కుటుంబ నియంత్రణ కొరకై నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చు చేసింది. అయినా ఆశించిన ఫలితాలు సాధించలేక పోయాం. దీనికి కారణాలు అనేకం. ముఖ్యంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రాకపోవడం. ఆదిశలో ప్రభుత్వాలు ప్రజల్లో అవగాహన కల్పించక పోవ డం. ప్రభుత్వ పథకాలలో అవకతవకలు, పారదర్శకత లోపించడం, మూఢనమ్మకాలు, నిరక్షరా స్యత, స్త్రీ సాధికారిత లేక పోవడం తదితరకారణాలు లక్ష్యసాధనకు అడ్డంకిగా మారాయని చెప్పక తప్పదు. ఇదే విషయంలో 1976లో భారత్‌లో జనాభా నియం త్రణ పథకాన్ని (పాపులేషన్ కంట్రోల్ పాలసి) అమలులోకి తెచ్చారు. దీనివల్ల జనాభాను మన ఆర్థిక రంగానికి అనుగు ణంగా అన్ని కోణాలలో తీర్చి దిద్దడం, ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చడం, జన జీవన శైలిని, ప్రమాణాలను వృద్ధి పర్చడం జరిగింది. ప్రస్తుతం భూమీద వందకోట్ల మందికి పౌష్టికాహారం దొరకడం లేదు. 40 కోట్ల మందికి ఆహారం దొరకడం లేదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని అధిక జనాభాగల దేశాలు తక్షణమే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు మూఢనమ్మ కాలను వీడి, కులాలకు, మతాలకు అతీతంగా కుటుంబ నియం త్రణ పథకాలను ఆచరించాలి. ఒక బిడ్డ ముద్దు – రెండోది వద్దు అన్న నినాదం అక్షర సత్యాన్ని చేయాలి. ఇందుకోసం ముఖ్యంగా యువతరం నడుం బిగించాలి. జనాభాను అదుపుచేసి, అక్షరాస్య తను పెంచాలి. ప్రతి ఒక్కరు మానవ వనరుగా మారిన రోజున దేశ భ్యుదయానికి వందకోట్ల మార్గాలున్నాయి అనడంలో అతిశయోక్తి కాదు. జన స్థిరీకరణ, నియంత్రణ, ప్రస్తుత ఆర్థిక రంగానికి అనుసంధానం చేస్తే జన జీవన జ్యోతి దేదీపమాన్యంగా వెలుగుతుంది. భూమాత భారం తగ్గుతుంది. పర్యా వరణ నిపుణుల అంచనా ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతి వైపరీత్యాలు సంభవించి జనాభాను తగ్గిస్తుంది. భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది.

జనాభా నియంత్రణ అందరి కర్తవ్యం.

ఇంతింతై వటుడింతింతై అన్న చందంగా నానాటికీ పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్లుగా ప్రకృతి వనరులు తరిగిపోతున్నా... వాటిని ఎప్పటికప్పుడు రీఛార్జి చేసుకునేందుకు, ప్రకృతి లేదా సహజ వనరుల్ని పొదుపుగా వాడుకునేందుకు ఎవరూ ప్రయత్నించటం లేదు. కాబట్టి వనరుల ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పర్యావరణాన్ని కాపాడుకునేలా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే మనం జరుపుకునే జనాభా దిత్సవాలు లక్ష్యం నెరవేరదు. కనుక జనాభా నియంత్రణ మన అందరి కర్తవ్యం.





వింతలు- విడ్డూరాలు



ప్రపంచవ్యాప్తంగా ప్రతీ 3 సెకన్లకు ఒక విమానం ల్యాండ్ అవుతోంది!

Aeroplane landing/Sec

నల్లత్రాచు ఏనుగును కరిస్తే ఆ ఏనుగు నాలుగు గంటల్లో చనిపోతుంది.





నీటి ప్రవాహం తక్కువున్నప్పుడు ఏంజెల్ జలపాతం నుంచి దూకే ధారలు నేలను తాకకుండానే ఆవిరైపోతాయి!

Angel Waterfalls



* ప్రపంచంలోకెల్లా అతిపెద్ద వాన చినుకుల్ని లేజర్ పరిజ్ఞానం ద్వారా గుర్తించారు. 8.6 మిల్లీమీటర్ల పరిమాణంలో ఉన్న ఈ బిందువులు 1995లో బ్రెజిల్‌లోనూ తరవాత 1999లో పసిఫిక్ మహా సముద్రంలోని మార్షల్ దీవుల్లోనూ కురిశాయట.

భూమ్మీదే అతి పెద్దదైన అమెజాన్ అడవిని ఒక దేశంగా



పరిగణిస్తే అది తొమ్మిదో అతి పెద్ద దేశమవుతుంది!



బెసంజీ అనే కుక్కలు మొరగవు. ఆఫ్రికాలో వీటిని వేటకోసం ఉపయోగించేవారు. ఇవి 17 అంగుళాల ఎత్తు, 11 కిలోల బరువు ఉంటాయి.




చీమ తన బరువు కన్నా 50 రెట్లు ఎక్కువ బరువుని ఎత్తగలదు, 30 రెట్లు ఎక్కువ బరువుని లాగగలదు.

ఏడాదికి అమెరికాలో 85,000,000 టన్నుల కాగితాన్ని వాడి పడేస్తున్నారు.



తనకి తాను యజమాని కాలేని మనిషి ఎన్నటికీ స్వతంత్రుడు కాలేడు - ఎపిక్టిలస్

కథ



అందమైన జీవితం

డా.మంతెన సూర్యనారాయణరాజు

సులక్షణా! మన వెంకటలక్ష్మి గారి అబ్బాయి పండరికి పెళ్ళయింది గదా! చాన్నాళ్ళ తర్వాత మూఢం వెళ్ళి కాపురానికొచ్చింది. వెళ్ళి చూసొద్దాం వస్తావా! అని గుమ్మంలో నుండి కేక వేసింది కృష్ణ తులసి. కట్టుకున్న పట్టుచీర కుచ్చెళ్ళు సర్దుకుంటూ సులక్షణ తులసి మాటలు వినిపించుకోలేదు. పల వసర్ల గొలుసు అలంకరించుకుని డ్రెస్సింగ్ టేబుల్ ముందు నిలబడి అద్దంలో చూసుకుంటోంది. కృష్ణతులసి సరాసరి సులక్షణ గదిలోకి ఎంట రయ్యింది. ఆమెను చూసి కొప్పులో తురుము కోబోతున్న పెద్ద మల్లె చెండును రెండుగా తెం పింది. ఒక ముక్క తన కొప్పులో అలంకరించు కుంది. మిగిలింది కృష్ణతులసి కొప్పులో తనే అలంకరించింది. ఇద్దరికీ బాడీ స్ప్రే తనే కొట్టింది సులక్షణ. ఇద్దరు వీధి గుమ్మం వైపు నడక సాగించారు.

పండరీనాథ్ లుంగీ బనీనుతో సీరియస్‌గా టి.వి.లో క్రికెట్ మ్యాచ్ చూస్తున్నాడు. అతని భార్య మనోహరి భర్తకు టీ తీసుకొచ్చియిచ్చింది. వెంటనే దాన్ని భార్యను అదోలా చూస్తూ "అమ్మేది! రోజూ తనే తెచ్చి ఇచ్చేదిగా.." అన్నాడు. ముఖం చిట్లిస్తూనే మనోహరి పెళ్ళాన్నొచ్చానుగా! ఏం.. నేను ఇక నుంచి మీకు టీ ఇవ్వకూడదేవిటీ! ఎంత కాలం అమ్మకూచిలా అఘోరిస్తారు అంది ఆరిందాలా. వెంకటలక్ష్మి అప్పుడే అక్కడికొస్తూంటే మనోహరి అత్తగారిని రాసుకుంటూ వెళ్ళి భర్త తాగిన టీ కప్పు తీసుకుని వెళ్ళిపోయింది. కొడుకు భుజం మీద చెయ్యేస్తూ పండరీ! దీని వరస చూస్తే నాకు అర్థం కాకుండా ఉంది. నేను చెప్పేది ఏ ముక్కా పూర్తిగా వినిపించుకోదు. ఎదుటి వాళ్ళను ఏ మాటా కడదాకా చెప్పనీయకుండా మధ్యలో అడ్డుపడుతూంది. అంతా నా ఖర్మ అంది." తల్లి.

" నీ కర్మ కాదు.. నా కర్మ" అన్నాడు.పండరి.

అప్పుడే పనిమనిషికి ఇవ్వగా మిగిలిపోయిన పుల్లమజ్జిగతో వేసిన పుల్లట్లు పళ్ళెంలో పెట్టి మనోహరి వీధిలోకి తీస్కెళ్ళింది.

దగ్గర్లో పచ్చగడ్డి మేస్తున్న ఆవు ముందు పెట్టింది. ఆ దృశ్యాన్ని సులక్షణ, కృష్ణతులసి ఇద్దరూ చూశారు. ఆ కపిలగోవు ముందుగా వాటిని వాసన చూసింది.ముందు ముట్టి ప్రక్కకు పెట్టి తోకతో వంటి మీద వాలిన ఈగల్ని తోలుకుంది. మనోహరికి చిర్రెత్తుకొచ్చి నే వేసిన పుల్లట్లు నీక్కూడా నచ్చలేదేవిటీ అంటూ గొణుక్కుంది. ఆకలి ఎక్కువగా వుందో ఏమో ఆ ఆవు ఆ అట్లను లుంగ పెట్టి వాటిని తినేసింది. తీరా వాటిని తినేశాక అది అక్కడ నిలబడనే లేదు. వేగంగా ఎటో వెళ్ళిపోయింది.

అప్పుడే ఇంటికొస్తున్న అతిథుల్ని స్వాగతిస్తూ లోనికి పిలిచింది. ఇద్దరూ హాల్లోకొచ్చి కూర్చున్నారు.

వెంకటలక్ష్మి ఆ యిద్దర్నీ పలకరించింది. ముగ్గురూ కబుర్లలో పడ్డారు. కృష్ణా! నువ్వెప్పుడు కొంటావ్ అల్లుణ్ణి అడిగింది వెంకటలక్ష్మి. వెంటనే సులక్షణ కలుగజేసుకుంటూ కృష్ణతులసికి ఒక్కగానొక్క కూతురు. చెన్నైలో కెమికల్ ఇంజనీరింగ్ చేస్తోంది. కావాలంటే వాళ్ళాయన కొండమీద కోతిని తాడట్టుకుని దింపగల సమర్థుడు అంది. తులసి ఏదోటి మాట్లాడాల్సిన అవకాశం రావడంతో బ్లాక్‌లో కొందామనుకున్నా బ్లాక్ పెళ్ళికొడుకులే మనకు దొరుకుతున్నారే గాని, తెల్ల వాళ్ళెక్కడా దొరకడం లేదు. మా అమ్మాయి కుందనపు బొమ్మ తెలుసుగా! అందుకని మంచి బుద్ధిమంతుడైన కుర్రాడు దొరకాలి. పైగా ఈడూజోడూ అందంచందం కూడా కోరుకోవడంలో తప్పులేదు కదా! అంది. అత్తగారితోబాటు మిగిలిన ఇద్దరికీ ట్రేలో మూడు కప్పులతో టీలు తెచ్చి అందించింది మనోహరి. ముగ్గురూ టీలు సిప్ చేశాకా ఖాళీ కప్పులు తీసుకుని అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది.

" వదినా మీ కోడలుకి పనీపాటలొచ్చా! వంటావార్పూ గట్రా బాగా చేస్తుందా! అత్తమావల్ని బాగా చూసుకుంటుందా! అసలే అన్నయ్య గారు మొహమాటస్తులు. పైగా చంటిపిల్లాడి మనస్తత్వం. నువ్వైతే ఆయన అలనా పాలనా జాగ్రత్తగా చూసుకుంటావు " అంది వెంకటలక్ష్మితో కృష్ణతులసి.

నిరాశానిస్పృహలతో ఉన్న ఇంటి యజమానురాలు కొద్దిగా నెమ్మదిగా" ఈనాటి ఆడపిల్లలకి మనకాలం ఆడపిల్లలకీ చాలా తేడా ఉంది. ఇప్పుడంతా పిదప కాలం. పిదప బుద్ధులు. అన్నింట్లో హైటెక్ స్పీడు. ఒక్కపనీ సరిగ్గా చెయ్యదు. అలాగని క్షణం తీరికగా కూర్చోదు. మొహర్బానీ కోసం మీలాంటోళ్ళొచ్చినప్పుడు తానే మంచీ, మర్యాదా, మన్ననా తెల్సిన దానిలా పెద్ద బిల్డప్ ఇస్తుంది. మా పండరి పైకి మాత్రం పెళ్ళామంటే గిట్టనట్టు నటిస్తాడు. కానీ అది వాణ్ణి కొంగున కట్టేసుకుని తప్పుకుంటోంది" అంది మూతి మూడు వంకర్లు తిప్పుతూ.

సులక్షణ ఆలశ్యం చెయ్యకుండా " అందుకనే వదినా పెద్దలు అద్దాల నాడు బిడ్డలు గాని గడ్డాలొచ్చాక మన బిడ్డలేవిటి " అంటూ వెంకటలక్ష్మి మాటకు వత్తాసు పలికింది.

మనోహరికి వాళ్ళ మాటలు వినిపించాయి. భర్త దగ్గరకెళ్ళి చేత్తో కావాలని తడుతూ వేణ్ణీళ్ళు తోడి "బాత్రూమ్‌లో పెట్టా! మీరెళ్ళి తొందరగా స్నానం చేసి వస్తే క్యారియర్ సర్దేసి ఉంచుతా! ఆఫీసుకు బయల్దేరుదురిగాని" అంది.

డాక్టరమ్మ బ్యాగ్ సర్దుకుంటూ వెంకటలక్ష్మి గారు! మీకిప్పుడో షాకింగ్‌న్యూస్ చెప్పాలి. అది వింటే మీకు కామెడీ కబురనిపిస్తే నాకేమిస్తారు? అని అడిగింది. పండరీనాథ్ తండ్రికి విషయం అర్థమైపోయింది. నవ్వాడు. డాక్టర్ గారూ! నన్ను సస్పెన్సుతో చంపక విషయం తొందరగా చెప్పండి. అప్పుడు మీకేమివ్వాలో ఆలోచిస్తాను అంది. పండరి అక్కడ నిలబడి ఉంటే తండ్రి ఆ టాబ్లెట్స్ తీసుకు రారా! అన్నాడు. డాక్టరమ్మ మనోహరి భుజమ్మీద తడుతూ వెంకటలక్ష్మి గారు మీరు నానమ్మ కాబోతున్నారు. పండరీనాథ్ తండ్రి కాబోతున్నాడు అంది. వెంకటలక్ష్మి వెంటనే వంటింట్లోకి వెళ్ళి గెస్టుల కోసం చేసిన స్వీట్ మైసూర్‌పాక్ ప్లేట్‌లో పెట్టి తీసుకొచ్చి ఇచ్చింది. అందరి ముఖాల్లో ఆనందం నాట్యమాడింది.

ఆ భార్యాభర్తలిద్దరూ అక్కణ్ణుంచి వెళ్ళిపోయాక " ఓయబ్బో! ఆ మాత్రం దానికి మగణ్ణి అదే తట్టి మరీ చెప్పాలిగావును. మాయదారి బిళ్ల బెట్టు. మేమూ ముప్పై యేళ్లుగా సంసారాలు చేస్తున్నాం! ఏనాడూ ఈ అతి ఎరగం" అంది వెంకటలక్ష్మి. ఇంటికొచ్చిన పేరంటాళ్ళకి సారెపొట్లాలు యిచ్చి కుంకుమ బొట్లు పెట్టి సాగనంపింది. వెళ్తూ వెళ్తూ ఆ ఇద్దరూ వదినా నీకు సమయం చిక్కితే మా ఇద్దరి ఇంటికి రాకూడదూ అన్నారు.

"వీలు చూసుకుని అలాగేలే వస్తాను. ఇది రాకముందు మేం ముగ్గురు ఏ చీకూ చింతా లేకుండా ఇంత ఉడకేసు కుని తిని కాలక్షేపం చేసేవాళ్ళం. ఈ మహాతల్లొచ్చాక నా బ్రతుకు మరీ హీనంగా తయారయ్యింది. పండరికి పెళ్ళి చేస్తే నా కష్టాలు గట్టెక్కుతాయనుకున్నా!

అబ్బే అంత అదృష్టమా! నాకిదో గుదిబండలా తయారయ్యింది. రాత్రి పన్నెండింటి దాకా టి.వి. చూస్తుంది. తెల్లవారి తొమ్మిదిం టికి గాని పడక గదిలోంచి ఊడిపడదు. పనిమనిషి వాకిలి ఊడ్చి, పాత్రలు కడిగి ఏడున్నరు వెళ్ళిపోతుంది. ఇంక ఆయన ఆలనాపాలనా కాఫీ టిఫిన్లు వంటా వార్పులు అన్నీ అయ్యేటప్పటికి ఇదిగో పది దాదాపు ఆయ్యూరుకుం 0శ్వటుంది. ఇలా ఎన్నాళ్ళింకా నేను కష్టపడాలో" అంది.

సులక్షణ, కృష్ణతులసీ వస్తామని వెంకటలక్ష్మికి చెప్పి వెళ్ళిపోయారు.

లోగడ మనోహరితో కాలేజీలో చదివిన నాన్సి, రాగిణి, పద్మ అనే ముగ్గురు స్నేహితురాళ్ళు భర్త అలా ఆఫీసు కెళ్ళాక ఇలా వచ్చారు. ముందుగా వాళ్ళకి టీ ఇచ్చింది.

అందులో రాగిణి మనోహరితో " ఎలాగుందే నీ కొత్త కాపురం?"అని ప్రశ్నించింది. కళ్లజోడు పెట్టుకున్న పద్మ స్నేహితురాలిని ఉద్దేశించి "మనో! ఇవ్వాళ మేమంతా మన ఊరి ఆదర్శ మహిళా మండలి వెల్ఫేర్ అసోసియేషన్ బిల్డింగు కట్టేందుకు డొనేషన్లు వసూలు చేస్తున్నాం" అంది.

నాన్సీ తన వంతుగా " నువ్వు కాదనకుండా మా కూడా రావాలి. మాతో కొద్దిగా కోపరేట్ చేయాలి. మరి.. మీ అత్తగారు అందుకు అంగీకరిస్తారా!' అంటూ అనుమానం వ్యక్తం చేసింది.

" పరందైతే నేను రెడీ! మీరు ఓ మంచి పని కోసం రమ్మంటుంటే ఆవిడెందుకు వద్దంటారు" అంది.

రాగిణి ఆమె చేతులు పట్టుకుని" సారీ! పద్మాకి ఏం మాటాడాలో, ఎలా మాటాడలో బొత్తిగా తెలీదు. ఈ నాన్సీ కూడా అంతే అంది. నాన్సీ, పద్మా సారీనే మనో! ఏదో సరదాకన్నాం. లోగడ ఎన్ని సమాజ హిత కార్యక్రమాలకు నువ్వు చేదోడు వాదోడై చందాలు వసూలు చెయ్యలేదు అంది. కొద్దిసేపు వెయిట్ చెయ్యమని లోనికెళ్ళి గులాబీ రంగు జాకెట్ లంగా మేచింగువి వేసుకుని ఎర్రరంగు ఓణీతో బైటికొచ్చింది మనోహరి.

ఎండ మండిపోతూండడంతో నలుగురూ తలో కూల్‌డ్రింక్ తాగారు. బిల్డింగు ఫండు వసూలైది. లెక్కేస్తే పన్నెండు వేలుంది. మహిళా మండలి ప్రెసిడెంటుకు అందజేసారు.

ఆమె తన ఇంట్లోనే ఆ నలుగురికీ భోజనాలు ఏర్పాటు చేసింది. మనోహరికి వెంకటలక్ష్మి ఫోన్ చేసింది." భోజనం చెయ్యలేదు. ఎక్కడున్నావమ్మా ? పండరి ఫ్రెండ్స్ ఇద్దరు ఢిల్లీ నుంచి వచ్చారట. వాళ్ళు లంచ్‌కి మన ఇంటికొస్తున్నారు. భోజనం చేసి రైలు ఎక్కుతారట. వెంటనే నువ్వు ఇంటికొచ్చేయ్. మా వాడూ ఆఫీసులో పర్మిషన్ పెట్టి వచ్చేస్తానన్నాడు " అని చెప్పింది. మనోహరి ఆలశ్యం చెయ్యకుండా ఇంటికి వచ్చేసింది. మహిళా మండలి ప్రెసిడెంటమ్మ ఇంట్లో చేసిన భోజనం మనోహరికి మాటిమాటికీ పులిత్రేనుపు వస్తోంది.

అత్తగారికి చేదోడువాదోడై తొందర తొందరగా వెజిటబుల్ బిర్యానీ చేసింది. పప్పు, వేపుళ్ళు రెండు కూరలు, రసం, పెరుగూ రెడీ చేశారు. స్నేహితులతో బాటు పండరీ వచ్చాడు. వాళ్లు ఆనందంగా భోజనం చేసి ఆదరాబాదరా బండికి వెళ్లిపోయారు. పండరీ వాళ్లని రైల్వేస్టేషన్ దగ్గర దిగబెట్టడానికి వెళ్ళాడు.

వాక్‌మెన్ పెట్టుకుని పాటలు వింటూ నాలుగు కావస్తుండగా మనోహరి పెరట్లో మల్లెమొగ్గలు కోస్తోంది. వీధి తలుపు ఎవరో కొట్టినట్లై వెళ్ళి తలుపు తీస్తే మావగారు. సిగ్గుతో ప్రక్కకు తప్పుకుంది. కోసిన పువ్వులు రెండు దండలు కట్టింది. అత్తగారికి ఒకటిచ్చి తన గదిలో దండేన మరోటి తగిలించింది. వీధి వాకిలి ముందు కళ్ళాపు జల్లి ముగ్గులెడదామని వంగి ముగ్గులేస్తూ స్పృహ తప్పి పడిపోయింది మనోహరి.

ఎందుకో మనోహరి మావగారూ, వెంకటలక్ష్మీ ఏం జరిగిందోనని అక్కడి కొచ్చారు. పండరి భార్యను భుజాని కెత్తుకుని ఇంట్లోకి తీసుకొచ్చి మంచం మీద పడుకోబెటా ్టడు.


ఆమె ముఖంపై చల్లని నీళ్ళు చిలకరించాడు. అమ్మా అంటూ మూలిగి, కాస్త తేరుకుంటూ అందర్నీ అయోమయంగా చూస్తూ నాకేమయ్యింది అని ప్రశ్నించింది మనోహరి. వెంటనే ఫోన్ చేసి లేడీ డాక్టర్ని బయల్దేరి అర్జంటుగా రమ్మన్నాడు పండరి. మనోహరి ఈ మాత్రం దానికి ఆవిడెందుకు అంది.

పది నిమిషాల్లో లేడీ డాక్టర్ తన స్కూటీ మీద వచ్చి చెక్ చేసింది. మావగారు అత్తగారి వైపు ఒకసారి నవ్వుతూ చూసి డాక్టర్ మనోహరి కళ్ళురెప్పలు విప్పిచూసింది. బలానికి ఒక న్యూరోబిన్ ఇంజక్షన్ చేసింది. బిళ్ళలు రాసిచ్చింది.

డాక్టరమ్మ బ్యాగ్ సర్దుకుంటూ వెంకటలక్ష్మి గారు! మీకిప్పుడో షాకింగ్‌న్యూస్ చెప్పాలి. అది వింటే మీకు కామెడీ కబురనిపిస్తే నాకేమిస్తారు? అని అడిగింది. పండరీనాథ్ తండ్రికి విషయం అర్థమైపోయింది. నవ్వాడు. డాక్టర్ గారూ! నన్ను సస్పెన్సుతో చంపక విషయం తొందరగా చెప్పండి. అప్పుడు మీకేమివ్వాలో ఆలోచిస్తాను అంది. పండరి అక్కడ నిలబడి ఉంటే తండ్రి ఆ టాబ్లెట్స్ తీసుకు రారా! అన్నాడు. డాక్టరమ్మ మనోహరి భుజమ్మీద తడుతూ వెంకటలక్ష్మి గారు మీరు నానమ్మ కాబోతు న్నారు. పండరీనాథ్ తండ్రి కాబోతున్నాడు అంది. వెంకట లక్ష్మి వెంటనే వంటింట్లోకి వెళ్ళి గెస్టుల కోసం చేసిన స్వీట్ మైసూర్‌పాక్ ప్లేట్‌లో పెట్టి తీసుకొచ్చి ఇచ్చింది. అందరి ముఖాల్లో ఆనందం నాట్యమాడింది. మనోహరి బుగ్గలు సిగ్గుతో ఎరుపెక్కాయి.

ఈ ప్రపంచం కఠినాతి కఠినమైంది. ఈ వాస్తవాన్ని ఎదుర్కోవడంలోనే సంతోష రహస్యం ఇమిడి వుంది. -బెర్ట్రండ్ రస్సెల్

సూర్య బుడత



సెల్‌ఫోన్

'ఒరేయ్ శ్రవణ్! కాలేజీకి టైమవుతుంది. నిద్రలే నాన్నా. ఇంకా ఎంత సేపు పడుకుంటావ్" అంటూ పిలిచింది తల్లి
శ్రావణి. " నేను కాలేజీకి వెళ్లను నేను చదువుకోను" అని జవాబిచ్చాడు శ్రవణ్". ఎందుకురా ఏమయింది ? అంది తల్లి.

" నాకు కొత్తబండి కావాలని నెల రోజుల నుంచి చెప్తుతున్నా. అయినా కొనిస్తలేరు. నాకు బండి , సెల్ ఫోన్ కావాలి ఒక్కొక్కడు మెడల బంగారం చైన్, చేతికి బ్రాస్‌లెట్, ఉంగరాలు, కొత్తకొత్త డ్రెస్‌లు వేసుకుని బండ్ల మీద కాలేజీకి వస్తున్నారు. మీనాన్న టీచరు నీవు గిట్ల ఎందుకు వస్తవు అని నాఫ్రెండ్స్ అడుగుతున్నారు" అన్నాడు శ్రవణ్.

"నీ తమ్మున్ని చూస్తే అట్లున్నడు . వానికి మెదడు వికసించడం లేదు. చదువు రాదు. తిని తిరగబట్టే. కొంచెము చదువు అచ్చినోడివి ఇట్లా చేయవడితివి" అని బాధపడింది శ్రావణి.

" తాతలు సంపాదించిన ఆస్తి లేదు. ఒక్క ఉద్యోగం మీద ఎన్ని కోరికలు నేరవేరుతాయి. నాకూ బంగారం పెట్టుకోవాలని లేదా ? నల్లపూసలు తోని కాలం గడుపుతున్నా . నాకు మంచి బట్టలు కట్టుకోవాలని లేదా? మీరు మంచిగ ఉంటే చాలు అని అనుకుంటున్నా . మీ నాన్నను ఎప్పుడన్నా బాధపెట్టినా . మీనాన్నమ్మ , తాతయ్యల మందులకే డబ్బంతా ఖర్చు కావట్టే " అని ఏడ్చింది శ్రావణి.

" ఇంకా రెండు సంవత్సరాలు మీరు ఖర్చు పెడితే నా చదువు అయిపోతది. నేను ఏదో ఒక పని చేసి బతుకుతా . అప్పుడు మీరు నాకు ఇవ్వవలసినఅవసరం లేదు. నా కోరిక బండి, సెల్‌ఫోన్ కావాలి " అని మంకుపట్టు పట్టాడు శ్రవణ్.

"నాన్న బయటకు వెళ్లాడు వచ్చినంక చెబుతా, నీవు లేచి కాలేజీకి వెళ్లు" అంది తల్లి.

"నాన్న వచ్చినాంక నేను లేస్తా" అన్నాడు శ్రవణ్.

వెంకటేశం బజారు నుండి కూరగాయలు తీసుకుని వచ్చాడు.

"శ్రవణ్ నిద్రలేవలేదా?కాలేజీకి పోడా" అన్నాడు వెంకటేశం.

"వానికి బండి, సెల్‌ఫోన్ కొనిస్తే కాలేజీకి పోతాడట. లేకుంటే చదువు కోడట! " అంది శ్రావణి.

"చిట్టి కడుతున్నా అది ఎత్తి నెలరోజుల వరకు బండి, సెల్‌ఫోన్ కొనిస్తా లేచి కాలేజీకి పొమ్మను " అని చెప్పి స్కూలుకు వెళ్లి పోయాడు వెంకటేశం.

ముసుగు కప్పి పడుకున్న శ్రవణ్ , తండ్రి మాటలు వినగానే లేచి సంతోషంతో గంతులు వేశాడు.

అన్నట్లుగానే నెల రోజులకు బండి , సెల్‌ఫోన్ కొనిచ్చాడు వెంకటేశం.

" ఇది కొనియ్యి అది కొనియ్యి అని ఆడించినట్లు కాదు .బుద్ధిగా చదివి మంచి ర్యాంకు తెచ్చుకోవాలి" అంది శ్రావణి.

"తప్పకుండా చదువుతాను అమ్మా!" అన్నాడు శ్రవణ్. శ్రవణ్ ఎంత అల్లరి చేస్తాడో అంత మంచిగా చదువుతాడు తన క్లాసులో . సెకండు మార్కులు తనవే.

అన్నట్లుగానే చాలా కష్టపడి చదివాడు శ్రవణ్ . ఈ రోజు ఆఖరు పరీక్ష " అమ్మా ! నేను పరీక్ష రాసి మా ఫ్రెండ్స్ ఇళ్లకు వెళ్లొస్తా నా కొరకు ఎదురు చూడకు" అన్నాడు శ్రవణ్.

"రేపు పోదువు లేరా! ఈ రోజు రెస్టు తీసుకో .ఇప్పటి దాకా చదివావు కదా!" అంది తల్లి .

శ్రవణ్ పరీక్ష రాసి బయటకు వచ్చాడు. బాగా రాశానని తృప్తితో బండి నడుపుతున్నాడు. జేబులో ఉన్న సెల్ మోగింది. సిద్దిపేటలో ఉన్న ఫ్రెండ్ మహేశ్ ఫోన్ చేశాడు. పరీక్షలు ఎలా రాశావని బండి నడుపుతూ మాట్లాడుతున్నాడు. ఎదురుగా వస్తున్న ఆటోను బండి గుద్దేసింది. ఎగిరి కిందపడ్డాడు శ్రవణ్. స్పీడ్ గా వెళ్లకపోవడంతో కాలుమాత్రమే విరిగింది. లేకపోతే ప్రాణాలు పోయేవి.

శ్రవణ్ మేనమామ కైలాసం హాస్పిటల్‌కు వచ్చి " సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ బండి నడపడమేమిటీ? నేటి యువతకు ఇదో పెద్ద షోకయ్యింది. మొన్న విక్రం అనే అబ్బాయి బండి నడుపుతూ సెల్‌లో మాట్లాడాడు ఎదురుగా వస్తున్న లారీ గుద్ది అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు " అంటూ కోప్పడ్డాడు.

"ఫోన్ వద్దురా అంటే వినకపోతివి? కాలు విరిగింది. హాస్పిటల్ ఖర్చులెట్లా పెట్టుకోవాలే. నీ చదువు ఖర్చులెలా భరించాలి? " అంటూ తల్లి శ్రావణి ఏడ్చింది.

"అమ్మా ! ఇక నుంచి బండి నడుపుతూ సెల్ మాట్లాడను ఐనా ఇప్పుడు నాకు సెల్‌ఫోన్ వద్దు " అంటూ లెంపలేసుకునానడు శ్రవణ్.

– రేగులపాటి విజయ లక్ష్మి


• పద్యాలు తెలుసుకుందామా

తలనుండు విషము షణికిని
వెలయంగా దోకనుండు వృశ్చికమునకున్
తలతోక యనక యుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ

భావము: పాముకు విషము నోటిలో ఉన్న కోరల్లో ఉండును. తేలుకు తోక చివర ఉండును. కానీ దుర్మార్గుడకు శరీరం అంతా విషయం వ్యాపించి ఉండును. అందుచే దుర్మార్గుడితో చాలా జాగ్రత్తగా ఉండాలి.

దారిని చూపండి

పిల్లలూ ఈ రాణికి దారిని చూపండి



తేడాలు గుర్తించండి



పిల్లకాయలు ఈ బొమ్మలో తేడాలని గుర్తిద్దామా!

రంగులు వేయండి

ఈ ట్వీటీ డక్ మరియు టెడ్డీబేర్‌కి బొమ్మలకి రంగులు వేయండి



చుక్కలు కలపండి

పిల్లలూ ఈ అంకెలను కలపండి చూద్దాం



ఇతరులు మనల్ని ఎలా గౌరవించాలని కోరుకుంటామో, ఇతరుల్ని మనం అలాగే గౌరవించాలి - షేక్‌స్పియర్

వాత్సాయన

తొందరపడకు సుందరవదనా...



రాఘవకు పట్టుమని పాతికేళ్లు వుండవు. మంచి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఉంది కదా అని రీసెంట్‌గా అప్సరసలాంటి అమ్మాయిని కూడా పెళ్లిచేసుకున్నాడు. హ్యాపీగా గడిచిపోతున్న వాళ్ల జీవితంలో...హఠాత్తుగా కలతలు రేగాయి. అప్పటిదాకా సుఖాలకు అలవాటుపడి...ఎసి లేనిదే నిద్ర కూడా పోని రాఘవ ఖర్చులు తగ్గించుకుంటున్నాడు...వీకెండ్ ప్రోగ్రామ్‌కి కనీసం పదివేలయినా ఖర్చుచేయందే నిద్రపోని రాఘవ అసలు బయటకు వెళ్లడమే మానేశాడు. ఇది మంచి పరిణామమే అనుకుంటే...చీటికీ మాటికీ భార్యపై అసహనాన్ని ప్రదర్శిస్తుంటాడు. అన్నింటికీ మించి పడక సుఖం అందించలేకపోతున్నాడు. ఇంటికి ఆలస్యంగా రావడం...వచ్చీరాగానే తింటం...పడుకోవడం... మళ్లీ తెల్లారిలేచి డ్యూటీ...ఇదే జీవితంలా అలవర్చుకుంటున్నాడు...ఇలా రాఘవే కాదు ఐదంకెల జీతగాళ్లు అంతా ఇప్పుడు తమ భవిష్యత్తు ఏమవుతుందా అని ఆలోచిస్తూ...సంసార సుఖాలకు దూరం అవుతున్నారు...అదంతా కేవలం మానసిక ఒత్తిడికి లోనవ్వడంవల్లేనంటున్నారు నిపుణులు...

మన దేశంలోనే కాదు...ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలలో ఉన్న వాళ్లను పట్టి పీడిస్తున్న సమస్య ఆర్థిక మాంద్యం. దాని దెబ్బతో ఆదాయవనరులు తగ్గిపోతున్నాయి. అన్ని కంపెనీలు ముందు జాగ్రత్త చర్యగా ఎక్కువ జీతం ఉన్న ఉద్యోగుల తొలగింపు కార్యక్రమాలు ముమ్మరం చేశాయి. అయితే ఆ ప్రభావం ఎక్కువగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులమీద ఎక్కువగా ఉండటంతో వాళ్లలో మానసిక ఒత్తిడి ఎక్కువయిపోయింది. దాంతో సెక్సువల్ లైఫ్ కూడా ఎంజాయ్ చేయలేకపోతున్నారని ఓ సర్వేలో తేలింది.

స్ట్రెస్ హార్మోన్ల పాత్ర...

హఠాత్తుగా ఏర్పడే మానసిన ఒత్తిళ్లను ఎదుర్కోవడానికి మన శరీరం ఎడ్రినలిస్ హార్మోన్‌ను ప్రయోగించి తీవ్ర ఒత్తిడినుంచి మన శరీరాన్ని దూరం చేస్తుంది. కాకపోతే రోజురోజుకూ పెరిగిపోయే ఒత్తిళ్లను ఎదుర్కునే క్రానిక్ స్ట్రెస్‌ని మన శరీరం ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండలేదనేది వాస్తవం. దాంతో మనిషిలో బడలిక, నిరుత్సాహం, నిస్తేజం వంటివి మనిషి శరీరంలో మెల్లిగా ప్రవేశిస్తాయి. మనిషిలోని రెసిస్టెన్స్ పవర్ కూడా మెల్లిగా క్షీణించడం మొదలవుతుంది. ఎప్పుడైతే రెసిస్టెన్స్ పవర్ తగ్గుతుందో...మానసిక ఒత్తిడితో కూడిన రుగ్మతలు ఒక్కసారిగా మనిషిమీద దాడిచేసే అవకాశం ఉంది. దాంతో మనిషి వాటి ప్రభావానికి పూర్తిగా లొంగిపోతాడు. దాంతో సెక్స్ పరమైన అంశాలను పెద్దగా పట్టించుకోడు. సంసార సుఖానికి ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో కాపురంలో కలతలు ఆరంభం అవుతాయి. బయటి సమస్యలకు తోడు...ఇంట్లో సమస్యలు ఏకుమేకై కూర్చుంటాయి. దాంతో అవి పెరిగి పెద్దయి కాపురాలు కూలిపోయే స్థితికి చేరుకుంటాయి.

పెర్ఫామెన్స్ యాంగ్జైటీ...

మరి కొందరికి ఎటువంటి సమస్యలు లేకున్నా...శోభనం రాత్రి ఏదేదో ఊహించేసుకుని...మరేదే చేసేద్దామనే తొందరపాటుతో...ఏమీ చేయలేక...ఆందోళన పడిపోయి డీలా పడిపోతుంటారు. దానినే పెర్ఫామెన్స్ యాంగ్జైటీ అంటారు. ఎక్కువగా తమని తాము నిరూపించుకుందామనుకుని కొందరు వేశ్యల వద్దకు పోయి ఫెయిలైపోతుంటారు. ఇది కూడా ఆ కోవకే వస్తుంది.

మనచేతుల్లోనే...

అయితే మానసిక ఒత్తిళ్లనుంచి మనం బయటపడలేమా? అని ప్రశ్నించుకుంటే దానికి సంబంధించిన మందులు తాత్కాలికంగా పనిచేసేవే తప్ప శాశ్విత నివారణ అంతా మన చేతుల్లోనే ఉంది. జీవితంలో ఎన్నో కాని పనులు ఉంటాయి. వాటన్నింటిని ఒక పద్ధతి ప్రకారం...ప్రణాళికాబద్ధంగా చేసుకుంటూ పోతే మనిషి ఒత్తిళ్లను జయించవచ్చు.

ఒత్తిళ్లన్నీ ఆర్థికపరమైనవే ఉండకపోవచ్చు....కొందరికి పని ఒత్తిడి...మరికొందరికి ఆరోగ్య పరమైన ఒత్తిడి...మరి కొందరికి మానసిక ఒత్తిడి...ఇలా చాలామందిలో చాలా రకాలుగా ఉంటుంటాయి.

అన్ని వయసులవారికీ....

అంతా అనుకుంటుంటారు...ఏ ఒత్తిడీ లేనిది పసివయసు శిశువులకు అని...ఆ వయసులో ఉంటే ఒత్తిడి ఆ శిశువు మీద కూడా ఉంటుంది. ఎప్పుడు త్వరగా లేచి నడుద్దామా...తనని ఎవరూ పట్టించుకోవడంలేదే అనే ఒత్తిడి చిన్నప్పటినుంచే మన వాతావరణానికి అనుగుణంగా వచ్చేస్తుంటుంది. పెద్ద నగరాలలో నివసించే చిన్నారులు ఉదయం లేచినప్పటినుంచి...రాత్రి పడుకుండేదాకా...తీవ్ర ఒత్తిళ్లతో బతికేస్తుంటారు. స్కూలుకు టైంకు చేరుకోగలమా...ఇంటికి క్షేమంగా వెళ్లగలమా...అని ఇలా ఏ వయసు వారికి వుండే ఒత్తిళ్లు ఆ వయసువారికి ఉంటూనే ఉంటాయి.

సమస్యలను అధికమించాలి...

అయితే ఈ సమస్యలన్నీ పెద్దవిగా చూడనక్కరలేదు. ఆలుమగలు ఇద్దరూ కూడా వాళ్లకంటూ కొంత మాట్లాడుకునే సమయాన్ని కేటాయించుకోవాలి. ఎన్ని పనులున్నా వాటిని ప్రణాళికాబద్ధంగా చేసుకుంటే ఇద్దరికీ మంచిదే. అలాగే ఆర్థిక ఇబ్బందులున్న ఆలుమగలు కూడా ఇద్దరూ కలిసి పనిచేసుకోవడమో...లేకపోతే ఇంటి ఖర్చులు తగ్గించుకోవడమో...లేకపోతే తమ ఆదాయానికి అనుగుణంగా ఖర్చుచేయడమో లాంటి పనులు అలవరుచుకోవాలి. సాధ్యమైనంత వరకూ పిల్లలకు కూడా ఎవరి పనులు వాళ్లు చేసుకునేలా తయారుచేయాలి. రోజుకు కనీసం అరగంటసేపయినా వ్యాయామం, యోగా లాంటి వాటికి మన శరీరాన్ని అలవాటుచేయించాలి. కొందరికి చెడువ్యసనాలతో కూడిన అలవాట్లు ఉంటాయి. క్రమంగా మెల్లిగా ఆరంభమై చివరకు దాన్ని వదులుకోలేక అలవాటుపడిపోతారు.

క్రైం స్టోరీ

ప్రేమికుడు కాదు... కాముకుడు

పాశ్చాత్య సంస్కృతి మోజో, సినిమాల ప్రభావమో, పెంపకంలో లోపమో.. మనిషిలో మానవత్వం మంటకలుస్తోంది.దానవత్వం మింటిగి ఎగుస్తోంది. భూతదయ మాట అటుంచితే, సాటి మనిషి పట్ల సానుభూతికూడా కరువవుతోంది. ముఖ్యంగా మగాళ్లు మృగాళ్లుగా మారిపోతున్నారు. ప్రేమ పేరుతో కామప్రకోపాన్ని ప్రదర్శిస్తున్నారు. తనను ప్రేమించలేదని ఒకడు, ప్రేమించి తనకు దూరం అవుతుందన్న అనుమానంతో ఇంకొకడు అమ్మాయిలపై దాడులకు తెగబడుతున్నారు. ప్రాణాలు తీస్తున్నారు. ఇటీవల ఇలాంటి దాడులు పెరిగి పోతున్నాయి. వీటికి భిన్నంగా ప్రియురాలు తనకు బ్రేకప్ చెప్పిందని పగతో రగిలిపోతూ.. ఆమెపై పగ పెంచుకున్నాడు ఓ వ్యాపారి.

చివరికి ఆమెను అంతమొందించాలన్న ప్లాన్ బెడిసికొట్టడంతో కటకటాల పాలయ్యాడు. ప్రియుడితో పాటు మరో ఇద్దరిని బెంగళూరు పోలీసులు అదువులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఆ వివరాలిలా ఉన్నాయి... బొమ్మనహళ్లికి చెందిన ప్రమోద్ బెంగళూరులో వ్యాపారం చేస్తున్నాడు. అతడికి కొన్నేళ్ల కిందట ఓ యువతి పరిచయమైంది. ఆపై వీరి పరిచయం ప్రేమగా మారింది. ఎనిమిదేళ్లు ప్రేమించుకున్నారు. ప్రేమపావురాల్లా తిరిగారు.ఒకరి ప్రేమను ఒకరు ఆస్వాదించారు. ప్రేమ సాగరంలో ఓలలాడారు. ఎనిమిది సంవత్సరాల సాఫీగా సాగిన ప్రేమలో విభేదాల అలజడి మొదలైంది. కారణాలు తెలియవు కాని ఇద్దరి మధ్య ఇటీవల భేదాభిప్రాయాలు పెరిగి పెద్దవయ్యాయి. ఎనిమిద సంవత్సరాల ప్రేమ బీటలువారింది. దీంతో ప్రమోద్‌కు ప్రేయసి బ్రేకప్ చెప్పేసింది. విడిపోవడంలో తప్పెవరిదనేది పోలీసుల విచారణలో తేలాలి.కాని రిలేషన్‌ను తెగదెంపులు చేసుకోవడాన్ని ప్రమోద్ అవమానంగా భావించాడో, లేక ప్రేయసి విరహాన్ని భరించలేక పోయాడో కాని, అతనిలో మృగాడు నిద్దుర లేచాడు. ప్రియురాలిపై పగ పెంచుకున్నాడు. అవసరమైతే అంతం చేయాలన్నంత ఆగ్రహంతో రగిలిపోయాడు. ఆ వక్రబుద్ధే అతన్ని కటకటాల పాల్జేసింది.

ప్రియురాలిపై ఆగ్రహంతో రగిలి పోయిన వ్యాపారి ప్రమోద్ బుర్రలో చెడు ఆలోచనలు నిద్రలేచాయి. ప్రియురాలిని భయంకరంగా వేధించాలని నిర్ణయించుకున్నాడు. అందుకు తానో పథకం రచించాడు. ఆమెను అసభ్యంగా వేధించాలని కుమార్ అనే యువకుడిని పురమాయించాడు. తన ప్రేయసి మనసును గాయపరచాలని అవసరమైతే ఏం చేసేందుకైనా వెనుకాడవద్దని కుమార్‌కు చెప్పి, లక్షా పదేల రూపాయలు ఇచ్చాడు. సుఫారీ పుచ్చుకున్న కుమార్ సిన్సియర్ గా పని ప్రారంభించాడు. కథ రక్తికట్టించాడు. ఫోన్ చేసి అసభ్యకరమైన మాటలతో చిత్రహింసలకు గురిచేశాడు. అంతే కాదు ప్రమోద్ ప్రేయసిపై దాడి చేయాలని తన స్నేహితులతో కలిసి కుమార్ ప్లాన్ రెడీ చేసుకున్నాడు. ప్రమోద్ ప్రియురాలి ఆఫీస్ వద్ద మాటు వేశాడు. ఆమె బన్నావాడిలో ఆఫీసు పని ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు తన స్కూటీ వద్దకు రాగానే ముగ్గురు ఆమెను సమీపించారు. ఇద్దరు యువతిని గట్టిగా పట్టుకోగా కుమార్ కత్తితో ఆమెపై దాడి చేశాడు. ఓ వైపు యువతి సాయం కోసం కేకలు వేస్తుండగా, మరోవైపు కుమార్ మూడుసార్లు కత్తితో పొడిచాడు. స్థానికులను చూసి భయంతో నిందితులు పరారయ్యారు. కుమార్ దాడిలో ప్రమోద్ ప్రియురాలు తీవ్రంగా గాయపడింది. స్థానికుల సమాచారంతో పోలీసులు మాత్రం రంగప్రవేశం చేశారు. బాధితురాలిని చికిత్స కోసం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో యువతిని అడిగి దాడికి కారణాలు తెలుసుకుని అవాక్కయ్యారు. ప్రేమించ లేదని దాడులు చేసిన వారిని చూశాం కాని, తన ప్రేయసిని హింసించమని, అవసరమైతే చంపేయమని సుఫారీ ఇచ్చిన ప్రేమకథ వినడంతో పోలీసులకు ముకుకన వేలేసుకున్నారు.అలాగని పోలీసులు కథవిని మిన్నకుండరుగా.... బాధిత యువతి చెప్పిన వివరాల ఆధారంగా ఆమె ప్రియుడు ప్రమోద్‌ను అదువులోకి తీసుకున్నారు. నిందితులపై ఐపీసీ సెక్షన్ 307 ప్రకారం కేసు నమోదు చేశారు. తనకు బ్రేకప్ చెప్పినందుకే ప్రేయసిపై ఈ అఘాయిత్యానికి సుపారీ ఇచ్చినట్లు పోలీసుల విచారణలో ప్రమోద్ అంగీకరించాడు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా మరో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. త్వరలోనే పరారీలో ఉన్న నిందితున్ని అరెస్ట్ చేస్తామని పోలీసులు చెప్పారు. ప్రేమించిన వ్యక్తి దూరమైతే బాధపడతారు. విరహవేదనతో దేవదాసులు అవుతారు. కాని ప్రియురాలు కటీఫ్ చెప్పిందని, పగ పెంచుకుని ప్రియురాలిని అంతం చేయాలి అనుకోవడం ప్రేమా? లేక వ్యామోహమా? ఆలోచించాలి.



కిరీటం అలంకరించుకొన్న శిరస్సు సుఖాలకు దూరం కావలసి వస్తుంది. -షేక్‌స్పియం

జాతకం

నా ఆర్థిక పరిస్థితి ఏం బాగోలేదు. గత నాలుగు నెలలుగా శాలరీ, నా ఉద్యోగ స్థితి ఎలావుం టుంది? భవిష్యత్తులో వేరే ఉద్యోగం దొరుకు తుందా?

– కె. లక్ష్మీ కుమార్, నెల్లూరు

మీరు ఇపుడున్న జాబ్‌లోనే కొంతకాలం ఉం డండి. 2014 నవంబర్ తర్వాత మార్పుం టుంది. ఈ సంవత్సరం సెప్టెంబర్ నుంచి బాగా నే ఉంటుంది.

కొన్ని పరిహారాలు పాటించడం మేలు.

'సుమంతో సుమంతో కార్తవీర్యార్జునాయనమః' ఇంట్లో ఏమైనా ఈశాన్య దోషాలుంటే సరిచేసుకోగలరు. వేలుకి రత్నాలేమైనా ఉంటే కొన్ని రోజులు తీసెయ్యడం చాలా మంచిది. ప్రతి మంగళవారం దేవాలయ సందర్శన చేయండి. 21 వారాలలో మంచి ఫలితాలుంటాయి.

★★★

మేడమ్, నాకు ఉద్యోగం ఎప్పుడు దొరుకు తుంది?

– వెంకట్, ఏలూరు

మీకు ప్రస్తుతం ఏలిన నాటి శని దశ నడుస్తు న్నది. అయినప్పటికీ ఈసంవత్సరం కన్నా వచ్చే సంవత్సరం ఫలితాలు బాగుంటాయి. పరిహారాలు పాటిస్తే అన్ని విధాలా మంచిది.

తూర్పు ముఖమున్న ఇల్లు సరికాదు

అనే మంత్రాన్ని రోజూ గంటసేపు జపించడం మేలు. ఏ రకమైన రత్నం ధరించవద్దు కొన్ని రోజులు. ప్రతి బుధవారం దేవాలయ సంద ర్శన మంచిది. వచ్చే సంవత్సరం నవంబర్ నుంచి రవి ప్రవేశం వలన స్థలమార్పు కూడా ఉంటుంది.

★★★

నాకు ఉద్యోగం ఎప్పుడు దొరుకుతుంది? ప్రయివేటు ఉద్యోగం దొరుకుతుందా లేక ప్రభుత్వ ఉద్యోగం వస్తుందా?

– పింగళి శ్రీనివాస్, విజయవాడ

గవర్నమెంట్ జాబ్ అవకాశాలు కొంచెం సుమా రుగా ఉన్నాయి. ఏ జాబ్ చేసినా మంచిదే చేసే అవకాశాలున్నాయి ముందు ముందు. అందుకు కొన్ని పరిహారాలు పాటించడం మేలు. ఉగాది సమయానికి వృత్తి, వివాహం వరుసగా సూచింపబడుతున్నాయి.

పరిహారాలు...

ఉండే ఇల్లు ఎట్టి పరిస్థితుల్లో వాయువ్య ముఖం (పశ్చిమ /ఉత్తరం) కాకూడదు. అలాగే వాయు వ్యంలో ఎలాంటి దోషాలు ఉండరాదు. బహుశా మీరుండే ఇంటికి ఈ రకమైన దోషా లు ఉంటే చూసుకోండి. వేలుకి 'ము త్యం' పనికిరాదు. కుడిచేతి ఉంగరం వే లుకి కెంపు, చూపుడు వేలుకి కనకపుష్య రాగం కలిపి ధరించండి. తూర్పు, ఈశాన్యం మీకు బాగుంటాయి.

★★★

నా పుట్టిన తేదీ సరిగా తెలియదు. నేను 1996లో ఎంసీఏ పూర్తి చేశాను. ఇప్ప టికీ ఉద్యోగ స్థిరత్వం లేదు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతు న్నాను. ప్రస్తుతం ఓ చిన్న కంపెనీలో తక్కువ శాలరీకి పనిచేస్తున్నా ను. నాకు పర్మినెంట్ ఉద్యో గం ఎప్పుడు లభిస్తుంది.

– జి.రామ్మోహన్

లేని వారికి దానము ఇస్తు న్నట్లుగా భా వన చేయండి. వీలైతే పంచదార, బియ్యం పిండి కలిపి ఇంట్లో ఎక్కడన్నా కనీసం కొన్ని రోజులు చీమలకు ఆహార పదార్థంగా అందించండి.

'శ్రీరాజమాతంగ్యైనమః' మంత్రాన్ని ప్రతి రోజు కనీసం గంట పఠించండి.

తూర్పు ముఖమున్న ఇల్లు మీకు సరిపడదు. వీలైనంత వరకు మీ కార్యక్రమాలు 'పడమర' వైపు అయితే మంచిది. మీకు పడమర, ఉత్తరం పనికి వస్తాయి. ఇంద్రనీలం (1 కేరట్‌పైన) కుడిచేతి మధ్య వేలుకి ధరించండి. ప్రతి ఆదివారం దేవాలయ సందర్శన. సూర్య నమస్కారాలు చాలా మేలు. అరుణ, ఆదిత్య హృదయ పారాయణ మంచిది.

★★★

నా డేట్ ఆఫ్ బర్త్ తెలియదు. నేను కోరుకున్న నెంబర్ 99. నేను ఏ పని చేసినా కలిసి రావడం లేదు. ప్రతి విషయంలో ఆటంకాలు ఎదురవు తున్నాయి. రావలసిన డబ్బులు రావడం లేదు. ఏం చేస్తే నాకు కలిసివస్తుందో చెప్పండి.

– మద్దినేని అంకమ్మ చౌదరి

మీరు అడిగిన దాని ప్రకారం నడుస్తున్న సమయంలో తీవ్ర ఆటం కాలున్నాయి. చివరి క్షణంలో ఆశాభంగాలు వస్తున్నా యి. కొన్ని పరిహారాలు పాటించండి. ప్రతి గురువా రం, శనివారం దేవాలయ సందర్శన, శనివార నియమం, శనికి సంబందించి 'నువ్వులు' దానం. రత్నాలు ధరించనవసరం లేదు. కొత్తగా ఇక ముందు ఎవరికీ అప్పులు ఇవ్వొద్దు.

ఆరు వారాల పాటు ప్రతి గురువారం ఆవుకి అరటిపండు పెట్టండి.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....

పుట్టిన తేదీ : ....

పుట్టిన సమయం : ....

పుట్టిన ఊరు (మండలం) : ....

ప్రశ్న : ....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

9-7-2017 నుండి 15-7-2017 రాశిఫలం




మేషం: Aries(అశ్విని, భరణి, కృత్తిక – 1) : వ్యాపారా భివృద్ధి జరుగును. సంఘములో పలుకుబడి పెరుగుతుంది. ఉద్యోగస్తులకు ప్రమోషన్లు, కోరుకున్న చోటుకు బదిలీలు జరు గును. రాజకీయ రంగంలోని వారికి విశేషాభివృద్ధి కలుగును. విద్యార్థులకు ఉన్నత విద్యనభ్య సించే అవకాశం కలుగుతుంది. ఆది, సోమ, మంగళ, బుధ, గురువారములు అనుకూలిస్తాయి.



వృషభం: Taurus (కృత్తిక – 2,3,4, రోహిణి, మృగశిర – 1,2): రాజకీయ రంగాల వారికి బాగుండును. బంధువుల సహకారం లభించును. చెడ్డవారితో చెలిమి వలన కొన్ని సమస్యలు వస్తాయి. నూతన వ్యాపారములు మొదలు పెట్టెదరు. విద్యార్థులు రాణింతురు. ఉద్యోగస్తులకు బదిలీలు జరుగును. అర్ధాష్టమ శనిగలదు. శ్రీ విష్ణువును పూజించుట మంచిది.




మిధునం: Gemini (మృగశిర –3,4 ఊహించని సంఘటనలు జరుగును. ఉద్యోగస్తులకు అధికారుల వేధింపులు ఉండును. నూతన స్థలములందు వృత్తి, వ్యాపారములు చేస్తారు. ప్రభుత్వ రవాణా, విద్యుత్ శాఖ లందు పనిచేయువారికి బాగుండును. దానధర్మాలు చేయుదురు. క్లబ్బులు, లాటరీ రంగాలవారికి లాభించును.



కర్కాటకం: Cancer(పునర్వసు –4, స్థల వ్యాపారస్తులు ప్రత్యర్థుల కన్నా ముందుండి లాభాలు సంపాదిస్తారు. నిరుద్యోగులు, విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. కోర్టు సమస్యల నుండి విముక్తి లభిస్తుంది.కుటుంబ వ్యవహారాల్లో ఇతరులు జోక్యం చేసుకుంటారు.




సింహం: Leo (మఖ, పుబ్బ, ఉత్తర –1) గృహోపకరణములు కొంటారు. పలుకుబడి సంపాదించుటకు గట్టి కృషి చేయుదురు. ప్రకటన, విద్యా రంగాల వారికి అనుకూలంగా ఉండును. విద్యార్థులు కష్టపడి చదవాలి. ముఖ్య విషయములందు నిర్ణయములు వాయిదా వేయడం మంచిది. ఏల్నాటి శని గలదు. శ్రీ విష్ణువును, వెంకటేశ్వరుని పూజించుట మంచిది. ఆది, సోమ, మంగళ వారాలు అనుకూలంగా ఉండును.



కన్య: Virgo (ఉత్తర – 2,3,4, హస్త, చిత్త –1,2) విద్యార్థులకు మంచి అభివృద్ధి కలుగును. రాజకీయ, సినీ, నాటక, ఇతర కళా రంగాల వారికి బాగుండును. అనుకున్న పనులు శ్రమ మీద జరుగును. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. ఆర్థికపరిస్థితి బాగుండును. శత్రువులను జయింతురు. వివాహాది శుభకార్యాలు జరుగును. బాకీలు వసూలు అగును. రైతులకు లాభదాయకం..



తుల: Libra (చిత్త –3,4, స్వాతి, విశాఖ –1,2,3) రాజకీయ నాయకులకు పలుకుబడి పెరుగును. ఉద్యోగస్తులకు బదిలీలు, ప్రమోషన్లు లభించును. తలపెట్టిన పనులు సుఖాంతమవుతాయి. చేతి పనుల వారికి విశేష ధనలాభం కలుగును. గనులు, భూమి, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభించును. శుక్ర, శనివారములు అనుకూలించును.



వృశ్చికం: Scorpio (విశాఖ –4 అనూరాధ, జ్యేష్ఠ) రాజకీయ నాయకులకు బాగుండును. ధైర్యముగా, సాహసంగా ఉందురు. కొత్త స్నేహితులు పరిచయమవుతారు. గూడాచారులకు బాగుండును. వివాహాది శుభకార్యములు జరుగును. పనులు, బాధ్యతలు సకాలంలో నేరవేర్చుదురు. మంగళ, బుధ వారాలు అనుకూలం. కార్మికులకు, చేతి పనివారికి ధనలాభం కలుగును.



ధనుస్సు: Sagittarius (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ –1) వృత్తి వ్యాపారస్తులకు విశేష ధనలాభం కలుగును. వాహన లాభాలు కలుగును. నూతన గృహనిర్మాణం చేయుదురు. విద్యార్థులకు ఉన్నత విద్యనభ్యసించే అవకాశం వస్తుంది. పాపభీతి, దయ కలిగి యుందురు. దాన ధర్మాలు చేయుదురు. అందరి అభిమానం పొందుతారు. బుధ, గురువారాలు బాగుండును.



మకరం: Capricorn (ఉత్తరాషాఢ –2,3,4, శ్రవణం, ధనిష్ఠ –1,2): వృత్తి వ్యాపారములు సామాన్యంగా ఉండు ను. విద్యుచ్ఛక్తి, టెలిఫోను,నిర్మాణ రంగం వారికి బాగుం డును. స్వయం కృషి వలన లాభాలు కలుగును. ప్రయా ణాలు వచ్చును. స్నేహితులతో జాగ్రత్తగా వ్యవహరిం చవలెను. ఆర్థిక ఇబ్బందికలిగినను, సకాలములో ధనం లభించును. అనాలోచిత ప్రయాణములు చేస్తారు. అష్టమ శని గలదు. శ్రీ విష్ణువును ,శ్రీవెంకటేశ్వరుని పూజించాలి. అపవాదులు, అపోహలు కలుగును.



కుంభం: Aquarius (ధనిష్ఠ–3,4, శతభిష, పూర్వాభాద్ర– 1,2,3 ఆరోగ్యము బాగుండును. స్త్రీ స్నేహం లభించును. వ్యవసాయ దారులకు స్వల్ప లాభం. వృత్తి, పాల, ఉత్పత్తుల, వస్త్ర వ్యాపారులకు లాభించును. బంధుమిత్రులతో కలహాలు వచ్చును. అధిక ధన వ్యయం కలుగును. అనవసర ప్రయాణాలు వచ్చును. శ్రీ సుబ్రమణ్యేశ్వరుని ఆరాధించుట మంచిది.



మీనం: Pisces (పూర్వాభాద్ర –4,

ఈ రాశి అన్ని రంగాల వారికి అనుకూలంగా ఉండును. విశేష ధనలాభం కలుగును. శుభకార్యాలు జరుగుతాయి. గ్రామాధికారం సిద్ధించును. ఆది, సోమ, మంగళ వారాలు అనుకూలము.

నిద్రపోయి కలగన్నాను బ్రతుకంతా సుందరమని. మేలుకొని కనుగొన్నాను బ్రతుకు పెద్ద బాధ్యత అని. -గొథె

ఆలయం

